కథ

# చాకలి పద్దు

నండూరి శ్రీనివాస్

**చింతచెట్టు సందుల్లోంచి, తొలి కిరణం గుండుమీద పడి సురుక్కుమంటోంది. గున్నేనుగులాంటి బట్టలమూట బరువుకి, వీపు లాగేస్తోంది. అయినాసరే బూరయ్య మాత్రం చెట్టు చాటు నుంచి ఇవతలకి రాలేదు. అరగంట నుంచీ అక్కడే నిలబడి, నాయుడుగారి దివాణం వైపు కన్నార్పకుండా చూస్తున్నాడు.**

దాదాపు తొమ్మిదవుతూ ఉండగా, నాయుడుగారు దివాణంలోంచి రోడ్డుమీదకొచ్చారు. వస్తూ వస్తూ ప్రహరీ గుమ్మం దగ్గర ఒక్కసారాగి, గుబురుమీసాల్ని దువ్వుకుంటూ అన్ని వైపులకీ చూశారు. బూరయ్య చప్పున చెట్టుచాటుకి తప్పుకున్నాడు. చెయ్యి వనక్కంటా చాపి, వీపు మీదున్న బట్టలమూట ఆయనకి కనిపించకుండా ఇంకొంచెం వెనక్కి లాగాడు. కన్నార్పకుండా ఆయన్నే గమనిస్తున్నాడు. నాయుడుగారు కండువా సరిచేసుకుని, చేతికర్రని టకటకలాడించుకుంటూ నెమ్మదిగా ముందుకి నడిచారు.

సూర్యుణ్ణే చూసే పొద్దుతిరుగుడు పువ్వులాగా, నాయుడుగారు ఎటెళ్తే బూరయ్య తల అప్రయత్నంగా అటు తిరిగిపోయింది. ఆయన సందుమలుపు తిరిగేదాకా ఆగి, ఓ రెండు నిముషాలయ్యాకా తేలిగ్గా ఊపిరి పీల్చుకుని, చాటునుంచి నెమ్మదిగా బయటకొచ్చాడు. గట్టిగా ఒళ్ళు విరుచుకుని, కావిడి బద్దలా శరీరాన్ని అటూ ఇటూ పంచాడు. నెమ్మదిగా దివాణంలోకి అడుగుపెట్టాడు.

"హమ్మయ్య! వచ్చావురా బూరయ్యా..." అరుగుమీద కూర్చుని లెఖ్ఖలు రాసుకుంటున్న గుమాస్తా కళ్ళద్దాల చాటు నుంచి చూస్తూ అన్నాడు. "నీ కోసం అయ్యగారు ఇప్పటిదాకా ఎదురుచూసీ చూసీ ఇప్పుడే అలా బయటకెళ్ళార్రా" బూరయ్య గుండెల్లో రాయి పడ్డట్టయ్యింది. ఏమీ ఎరగనట్టు మొహం పెట్టాడు. "నా కోసం ఎదురు సూసింఢ్రా బాబయ్యా. ఎందుకయ్యుంటాదీ?"

"ఎందుకేమిట్రా వెధవా! అయ్యగారి శాలువా ఉతుకుతానని పట్టికెళ్ళి నెల్రోజులయ్యిందిగా, దానికోసం! పోనీ ఈ రోజైనా తెచ్చి తగలడ్డావా?"

బూరయ్య బుర్ర గోక్కుంటూ, "అయ్యో అదా బాబయ్యా, ఉతికి ఇంటికాడ సెపరేటుగా ఎట్టినా... తేవడం మర్సిపోయినా, గమ్మున గుడ్డలు లెక్క సూసేసినారంటే, ఉరుక్కుంటూ పోయి సిటికెలో తెచ్చేస్తా" అన్నాడు.

"నీ మొహం! నెల్రోజుల్నుంచీ అదే కథ చెప్పేడుస్తున్నావ్!" అంటూ గుమాస్తా గోడకి వేళ్ళాడుతున్న క్యాలండర్ తీసి, వెనక్కి తిప్పి లెఖ్ఖ చూట్టం మొదలుపెట్టాడు. "బట్టలు మురికి మురిగ్గా ఉన్నాయిరా. ఎక్కడ పడితే అక్కడ ఆరేస్తున్నావా ఏం?"

బూరయ్య తోక తొక్కిన త్రాచు పాములా లేచాడు. "బట్టలు టయాముకి తెస్తల్లేదనండి, ఎన్నన్నా పడతా! కానీ నేను ఉతికిన బట్టలకే వొంకెట్టారంటే ఊరుకోనేదిలే బాబయ్యా. ఒక్క మరకుంటే సూపింసండి, మీకూ మీ వంశానికీ జీవితాంతం గుడ్డలు ఊరికే ఉతికిస్తా"

గుమాస్తా నవ్వుకుంటూ లెఖ్ఖ తేల్చాడు. "అయ్యగారి శాలువా తప్ప మిగితా పద్దంతా సరిపోయిందిరా"

బూరయ్య వీధి గుమ్మం వైపు కంగారుగా చూస్తూ, "పైసలిప్పిస్తే నే ఎల్లొత్తా బాబయ్యా" అన్నాడు.

"ఆగరా... కంగారేంటి? ఈ రోజు అయ్యగారొచ్చేవరకూ నీకు పైసలివ్వద్దన్నారు. కాస్సేపు కూర్చో..."

బూరయ్య కంగారుగా లేచి, బట్టలు మూటకట్టిన దుప్పటి దులిపి, మడతెట్టి చంకన పెట్టుకుంటూ "మీకాడ డబ్బులేడకి పోతాయిలే బాబయ్యా, రేపో మర్నాడో తీసుకుంటా..."అంటూ గుమాస్తా సమాధానం కోసం ఎదరు చూడకుండా గబగబా బయటకి పరుగెత్తాడు.


సరిగ్గా వాడు గేటు దాటుతూ ఉండగానే, నాయుడుగారు ఎదురొచ్చారు. ఆయన గుమ్మంలో నించుంటే పక్కనుంచి ఇంకో మనిషి వెళ్ళడానికి చోటుండదు. ఆరడుగుల భారీ విగ్రహం, గంభీరమైన మొహం! ఎస్వీ.రంగారావులాంటి గొంతుతో "ఏరా బూరయ్యా బాగున్నావా?" అన్నారు.

బూరయ్య చంకలోంచి దుప్పటి జారిపోయింది. ఆయన కళ్ళల్లోకి సూటిగా చూడలేక, క్రిందకి వంగి దుప్పటి తీసుకుంటున్నట్టు నటిస్తూ "బాగుండానయ్యా అంతా మీ దయ" అనేసి పక్కకి తప్పుకుని ఆయనకి దారిచ్చాడు. ఆయన లోపలికెళ్ళిపోతే, చల్లగా జారుకుందామని వాడి ఆశ.

ఆయన గుమ్మం దగ్గర్నుంచి అంగుళమైనా కదల్లేదు. "ఏరా ఈ మధ్య నాకు కనిపించకుండా తిరుగుతున్నావట" ఆయన గొంతు

**శ్రీశ్రీ శతజయంతి సందర్భంగా నిమ్మగడ్డ ఫౌండేషన్ సౌజన్యంతో శ్రీ కె.ఆర్.కె. మెమోరియల్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ నిర్వహించిన కథల పోటీల్లో ద్వితీయ బహుమతి పొందిన కథ ఇది.**





ఉరుము ఉరిమినట్టుగా వుంది.

బూరయ్యకి కాళ్ళూ చేతులు సన్నగా వణికాయి. చంకల్లో చెమట పట్టింది. నాలుక పిడచకట్టుకుపోయింది. సమాధానం చెప్పకుండా తలొంచుకుని నిలబడ్డాడు.

"ఏరా, అడుగుతుంటే నిన్ను కాదూ... బెల్లంకొట్టిన రాయిలాగా... ఇంతకీ నా శాలువా తెచ్చావా లేక, ఈసారి కూడా పద్దు తేడా వచ్చిందా?"

"అయ్యా... అదీ మొన్నా... వాడు"

"ఏమిట్రా ఆ నసుగుడు? కొంపదీసి పోగొట్టేశావా ఏంటి?"

బూరయ్య చేతులు జోడించాడు. "తమరి శాలువా పోగొట్టేటంతటోణ్ణా నేను? బద్రంగా నా కాడే ఉందయ్యా"

"ఆ మరకని నువ్వు ఉతకలేకపోతే చెప్పరా, నేను పట్నం పంపించి వేరేవాళ్ళ చేత ఉతికించుకుంటాను".

"... ..." బూరయ్య వంచిన తలెత్త లేదు.

"నా భార్య చనిపోయేముందు ఆ శాలువా నా కోసం అల్లిందిరా" ఆయన గొంతు గద్గదమయ్యింది. సిమ్లా నుంచి ఊలు తెప్పించి మరీ అల్లింది... ఈ పెద్ద వయస్సులో, అదేసుకుని తిరుగుతుంటే అదో రకమైన తృప్తి! తనే నా పక్కన్నించుని భుజమ్మీద చెయ్యేసిన అనుభూతి. అది పోయిందని మాత్రం చెప్పకురా బూరయ్యా..."

నాయుడుగారి కళ్ళవెనుక సన్నటి నీటితెర కదలాడటం బూరయ్య గమనించాడు. ఊరినంతటినీ శాశించే ఆ కళ్ళల్లో నీళ్ళు చూసి వాడు తట్టుకోలేకపోయాడు. కరిగి నీళ్ళైపోయాడు. మోకాళ్ళమీద చతికిల పడి చేతులు జోడించాడు. "అయ్యా... దర్మపెబవులు... మీరట్టా జాలిగా అడగమాకండయ్యా, నేను సూళ్ళేను. మన్నించండయ్యా... రేపు కోడి కూసే ఏలకల్లా మీ శాలువ మీ కాడుంటాది. సత్తె పెమాణకంగా సెప్తన్నా, నన్ను నమ్ముండయ్యా..." అంటూ వంగి వంగి దణ్ణాలు పెడుతూ కళ్ళు తుడుచుకుని వెళ్ళిపోయాడు.

నాయుడుగారి కళ్ళవెనుక సన్నటి నీటితెర కదలాడటం బూరయ్య గమనించాడు. ఊరినంతటినీ శాశించే ఆ కళ్ళల్లో నీళ్ళు చూసి వాడు తట్టుకోలేకపోయాడు. కరిగి నీళ్ళైపోయాడు. మోకాళ్ళమీద చతికిల పడి చేతులు జోడించాడు.

***

"ఈ పొద్దేమో ఇట్టా బేజారైపోతుండావు. మరిన్నాళ్ళపట్టీ శాలువ ఉతక్కుండా ఏం సేసినావు మావా?" మంగి ఆశ్చర్యంగా అడిగింది.

బూరయ్య రేవు దగ్గర బట్టలుతికే బండ మీద విచారంగా కూర్చునున్నాడు. మధ్య మధ్యన చిన్న చిన్న రాళ్ళు తీసి చెరువులో విసురుతున్నాడు. "నేనేం ఊరికే కూకోలేదే. సానా పెయత్నించా. ఆ మాయదారి మరక ఎంతకీ పోలే. నన్నేం సేయమంటావ్?"

"నీ అంతటోడు ఉతకలేని బట్ట కూడా ఉందా మావా?"

"అవునే! మా అయ్యకాడ అన్నీ గమనించినా గానీ, 'ఉన్ని' బట్టలు ఎట్టా ఉతకాలో ఏనాడూ సూళ్ళేదే. నా కర్మకాలి ఇదేమో ఉన్నిశాలువా".

"పోనీ ఆల్ల బట్ట ఆల్లకే ఇచ్చేసి, మనవల్ల గాదని సేతులెత్తేత్తే?"

'సాల్లేయే నోర్మూయ్!" బూరయ్య ఉక్రోషంగా లేచాడు. "అది ఉతికేత్తాననీ, డాగు ఎక్కడుందో కనుక్కోలేనత ఇదిగా సేసేత్తాననీ, అదనీ ఇదనీ అయ్యగారికి ఎన్నో దాబులు సెప్పి బట్ట తీసుకున్నానే. ఇపుడు ఎనక్కిచ్చేత్తే పరువు పోదా? ఆ మారాజు ఎంత జాలిగా అడిగిండనుకున్నావ్? ఆయనసేత అట్టా అడిగించుకోడానికి, నేను మడిసి జనమే ఎత్తానా అనిపించిందే. అందులోనూ అది అమ్మగోరు ఆయనగోరికి ఇచ్చిన ఆకరి బగుమతంట. ఆ సంగతెలీకే ఇన్నాల్లూ అశ్రద్ద సేసినా. ఇపుడు తల్చుకుంటే, నా మీద నాకే అసయ్యమేత్తున్నాదే... ఎంత సల్లని తల్లే ఆ తల్లి! వేరే ఏ అమ్మైనా సాకలోడు రాగానే, మూట దింపించి లెక్క సూత్తాదా. ఆయమ్మ మటుక్కా ముందు కడుపునిండా బువ్వెట్టి ఆ తరువాతే బట్టల ఊసెత్తేదే. ఆ శాలువా ఇలువ తెలీకే నెల్రోజులుగా ఊరకున్నా. ఇక ఆగేది లే. ఈ రోజుతో అదో నేనో తేలిపోవాల!"

"ఇప్పుడేం సేత్తావ్ మావా?"

"పట్నం ఎల్తానే..."

"ఎల్లి?"

"ఆడ మన సింగడు లాండ్రీ దుకాణం ఎట్టుకున్నాడు గదా. అది సగాయం తీసుకుంటా".

"ఎవడూ... సింగన్నా? ఆడి మొగం! ఆడు నాలుగేళ్ళు నీ కాడే పన్నేర్చుకున్నాడు. నీకే సేతకాంది ఆడి వల్లేటవుద్ది మావా?"

"అట్టా తేలిగ్గా తీసిపారేయమాకే మంగీ! ఆడు బస్తీలో అంత పెద్ద దుకాణమెట్టినాడంటే, కాయంగా ఆడికాడ ఏదో ఒక మెసీను ఉండే ఉంటాది. ఎట్టాగైనా ఈ రోజు ఆ సంగతి సూడాల్సిందే" అంటూ బూరయ్య గబగబా పాకలోకెళ్ళాడు. సిల్కు చొక్కా ఖాకీ నిక్కరూ వేసుకుని, పెట్టె అడుగునున్న నాయుడుగారి శాలువా తీసి భద్రంగా కవర్లో పెట్టి, అద్దం చాటునున్న సింగడి అడ్రస్సు తీసుకుని బయల్దే రాడు.

"మావా... ఓ నిముసం ఆగవో!" అంటూ మంగి కంగారుగా పరుగెత్తుకుంటూ ఇంట్లోకెళ్ళి రెండు నిముషాల్లో బయటకొచ్చింది. వస్తూనే, నల్ల కళ్ళద్దాలు తెచ్చి బూరయ్య కళ్ళకి తగిలించింది.

"ఇప్పుడీయెందుకే?"

"అదేంది మావా! బస్తీకెల్తున్నావ్, దొరబాబులా ఉండొద్దూ? సింగడు కలర్ డింకులూ గట్రా ఇత్తే, జలుబు సేత్తాందని ఎర్రిమొగం ఏసుక్కూచోక ఎంచక్కా తాగేయ్! ఆడ నీకు తెలీని మెసీన్లూ గట్రా సూపించినా తెల్సున్నట్టే వాగేయ్! నువ్వు గురువూ ఆడు నీ సిస్యుడూనూ. ఆ పొజిసనుకి సరిపడా దాబూ దర్జా సూపించాల. అర్థమైందా?"

బూరయ్య నవ్వుతూ, "నేను ఎలతాంది బట్ట ఉతికింసుకురావడానికే, పెళ్ళిసూపు లక్కాదు... సర్లేవే ఎల్లొత్తా" అంటూ ముందుకి కదిలాడు.

రెండడుగులేశాడో లేదో మంగి మళ్ళీ కేకేసింది. "మావోయ్ డబ్బులు సాలినంత తీసుకుండావా?"

"ఓసోస్ నేనేదైనా బస్తినంతా కొనేడానికి ఎల్తన్నానా ఏంది? బస్సు సార్జీ ఆర్రూపాయలు, రానూ పోనూ పన్నెండు. మొత్తం ఇరవై తీసుకొన్నా. సాలుగా"

"మరి ఆ శాలువకి?"

"దానికి డబ్బెందుకే, మన సింగడు ఫ్రీగా ఉతికిస్తాడులే!"

"ఎందుకైనా మంసిది ఉంచుకో మావా" అంటూ మంగి ఓ యాభై నోటు బూరయ్య చేతిలో పెట్టింది.

"వార్నీ! యాభై ఎందుకే! ఓ వేళ ఉతకడానికి పైసలు తీసుకున్నా మహా అయితే ముప్పావలానో మూడ్రూపాయల్లో ఉంటాదే! అంతేగా"

"బస్తీలో పెత్తీదీ డబలుంటాది మావా... మనం ఓ దుప్పటి గంజెట్టడానికి రూపాయి తీసుకుంటే ఆళ్ళు రెండు. మనం అయిదైతే ఆళ్ళు పది. ఉంచు మావా... బరువా, బారమా?"

బూరయ్య చిరునవ్వు నవ్వుకుంటూ, ఆ యాభై జేబులో పెట్టుకుని మంగికి చెయ్యూపి ముందుకి కదిలాడు.

***

చాకళ్లందరూ ఒకే రోజు చాకిరేవు పెట్టేసి, పక్క పక్కనే బట్టలారేస్తే పల్లవీధి చెరువుగట్టు ఎలా ఉంటుందో, బూరయ్యకి పట్నం అంత ఇరుగ్గా అనిపించింది. ఎక్కడ చూసినా ఇరుకు ఇళ్ళూ, ఇరుకు వీధులూ... వాళ్ళనీ వీళ్ళనీ అడుగుతూ మెల్లిగా సాయంత్రానికి, "సింగ్ డ్రై క్లీనర్స్" షాపుని వెతికి పట్టుకున్నాడు.

షోకేస్ అద్దాల వెనుక రంగురంగుల ఇస్త్రీ బట్టలు, గాజుపెట్టెల్లో పెట్టిన సీతాకోకచిలుకల్లా కనిపిస్తున్నాయి.

"అబ్బో మనోడు మంచి షాపే ఎట్టాడే" అనుకుంటూ బూరయ్య చొరవగా షాపులో కెళ్ళబోతుంటే, కౌంటర్ వెనకాల కూర్చున్న అమ్మాయి అడ్డగించింది.

"ఏయ్! ఎవరు కావాలి?"

"సి... సింగన్న... సింగడున్నోడా?" బూరయ్య తడబడుతూ అడిగాడు.

"ఇక్కడ సింగడెవడూ లేడుగానీ ముందు బయటకి నడు!"

"ఏయ్ పిల్లా, నేనేరనుకున్నావ్? మీ వోనరు నాకాడే పన్నేర్సుకున్నాడు తెల్సా! ఓపాలి బైటికి పిలు".

ఆ అమ్మాయి ఫకాల్న నవ్వింది. "నీ దగ్గరా... పన్నేర్చుకున్నారా? ...సర్లే...బాస్ లేరు, బయటకెళ్ళారు".

"సర్లే ఆడొచ్చేదాకా ఈడనే కూకుంటా"



అంటూ ఆ పక్కనే ఉన్న కుర్చీలో కూర్చోబోయాడు.

ఆ అమ్మాయి చిరాగ్గా చూస్తే "ఏయ్ అక్కడ కూర్చోకు. కస్టమర్లు కూర్చునే ప్లేసది!" అంది.

బూరయ్య కోపంగా లేచెళ్ళి ఆ పక్కనే గోడ దగ్గర నించున్నాడు. ఆ అమ్మాయివైపే గుర్రుగా చూస్తున్నాడు. సింగడు రాగానే తనకిచ్చే మర్యాద చూసి ఆ అమ్మాయి ఎలా దంగైపోతుందో ఊహించుకుంటూ ఆ అమ్మాయి మీద జాలి పడిపోతున్నాడు.

గంట పోయాకా, ఓ బైకొచ్చి సర్రున షాపుముందాగింది!

గిరజాల జుట్టూ, పిల్లిగెడ్డం, నల్ల కళ్ళద్దాలూ పెట్టుకుని బూట్లేసుకున్న మనిషి బైకు మీంచి స్టైల్‌గా దిగాడు.

సన్నగా విజిలేసుకుంటూ, బండి తాళాన్ని చూపుడు వేలితో గిరగిరా తిప్పుతూ లోపలికెళ్తున్నాడు.

అతణ్ణి పోల్చుకోవడానికి బూరయ్యకి అట్టేసేపు పట్టలేదు! మొహం చేటంత చేసుకుని "ఒరేవ్! సింగన్నోయ్" అన్నాడు.

వెళ్ళిపోతున్నతను ఒక్క నిముషం ఆగి బూరయ్య దగ్గరకొచ్చి, కళ్ళద్దాలు తీసి చూస్తూ "ఓహ్ మాస్టర్ నువ్వా... బాగున్నావా?" అన్నాడు.

బూరయ్య సంతోషంతో "వార్నీ దుంపతెగా సింగన్నా! నీ మాటలో, మడిసిలో ఎంత మార్పొచ్చేసినాదిరా... దొరబాబుమల్లే ఉండావ్" అన్నాడు.

సింగడు ఇబ్బందిగా చూస్తూ, "మాస్టర్, సింగన్నా... రంగన్నా అని ఊరిపేర్లతో పిలవకు... ఇప్పుడు నా పేరు సింగ్" అంటూ షాపులోకి నడిచాడు. లోపలికెళ్తూ తన వెనకాలే ఉన్న చిన్న చెక్కతలుపు 'టప్' మని మూశాడు. బూరయ్యకి కౌంటర్ ఇవతలే నించోక తప్పలేదు. "అద్సరే సింగూ... నీకు పెళ్ళైనాదా, పిల్లలుండారా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు.

సింగ్ దేనికీ సమాధానం చెప్పకుండా, కస్టమర్స్ దగ్గర డబ్బులు తీసుకుని లెఖ్ఖ రాసుకోవడంలో మునిగిపోయాడు.

బూరయ్యని అస్సలు పట్టించుకోలేదు. చాలాసేపు నించునీ నించునీ బూరయ్యకి విసుగొచ్చి, ఇంక లాభం లేదన్నట్టు కవర్లోంచి శాలువా నెమ్మదిగా బయటకి తీసాడు. "సింగూ... ఈ మరక ఎంసేసినా వొదలట్లేదురా... కొత్త నీ వల్లొతుందేమో సూత్తావా" అంటూ శాలువని కౌంటర్‌పైన పెట్టాడు.

సింగ్, కౌంటర్‌లో అమ్మాయి వైపు చూస్తూ, "ఇది తీసుకుని బిల్లివ్వు"అన్నాడు.

ఆ అమ్మాయి శాలువా తీసుకుని బరబరా బిల్లు రాసి, "ఎనభై రూపాయలు... వారం పోయాకా రా" అంది.

బూరయ్యకి నోట మాట రాలేదు. "ఒరేయ్ ఇది ఇయ్యాలే అర్జెంటుగా కావాల్రా... ఇప్పుడే ఉతికి ఇచ్చెయ్యాల. మన పరువుకి సంబందించిన ఇసయంరా" అన్నాడు.

సింగ్ కౌంటర్లోంచి ముందుకి వంగి, "మాస్టర్! అలా లైనుకి ముందోసారీ చివరోసారీ 'ఒరేయ్', 'రా' అనకు. నేనిక్కడ పరువుగా బ్రతుకుతున్నా..."అన్నాడు నెమ్మదిగా.

బూరయ్యకి బుర్ర తిరిగిపోయింది."నాకు కాపీ గ్లాసులందించిన నాయాలివి, నీకెంత కొవ్వెక్కిందిరా..." అని మనస్సులోనే తిట్టుకుంటూ చేతులు కట్టుకుని, "రేతిరికల్లా

**సింగడు ఇబ్బందిగా చూస్తూ, "మాస్టర్, సింగన్నా... రంగన్నా అని ఊరిపేర్లతో పిలవకు... ఇప్పుడు నా పేరు సింగ్" అంటూ షాపులోకి నడిచాడు. లోపలికెళ్తూ తన వెన కాలే ఉన్న చిన్న చెక్కతలుపు 'టప్' మని మూశాడు.**

కావాల సింగ్‌గోరూ, ఈలవుద్దా" అన్నాడు.

సింగ్ ఆ శాలువా బూరయ్య వైపు తోస్తూ, "బట్టలు ఇక్కడే ఇప్పుడే ఉతికిచ్చేయడానికి మా షాపులో చాకిరేవేం లేదు" అన్నాడు. కౌంటర్లో అమ్మాయి కిసుక్కున నవ్వింది.

బూరయ్య దెబ్బతిన్న పులిలా పైకి లేచాడు. అంతలోనే ఏదో గుర్తొచ్చినట్టు "పోనీ ఈ మరక ఎట్టా పోతాదో సెప్తే, నేనే ఉతుక్కుంటా" అన్నాడు.

"సారీ కుదర్దు! అది బిజినెస్ సీక్రెట్. అవన్నీ చెప్పేస్తే మేము షాపు మూసుక్కోవాలి" అన్నాడు సింగ్!

"బస్తీలో ఇళ్ళూ, ఈదులే గాదు, మనసులు కూడా ఇరుకే..." అనుకుంటూ బూరయ్య కవర్ తీసుకుని నిరాశగా బయట కొచ్చాడు. ఇంకో నాలుగు లాండ్రీల్లో ప్రయత్నించి, అక్కడా భంగపడి తిట్టుకుంటూ, కాళ్ళీడ్చుకుంటూ బస్టాండుకొచ్చేసరికి బాగా చీకటి పడింది! ఆఖరి బస్సు కోసం ఎదురు చూస్తూ నిరాశగా బెంచీమీద కూర్చున్నాడు.

**"జరగాల్సింది చూడండ్రా... మళ్ళీ ఎండెక్కితే శవాన్ని కదల్చడానికి వీల్లేదు" అరుగుమీంచి పూజారిగారన్నారు. జనాల్లో కదలిక మొదలయ్యింది. ఒక్కొక్కళ్ళూ ముందుకెళ్ళి నాయుడిగారి శరీరాన్ని చూసొస్తున్నారు. దండలేస్తున్నారు. బూరయ్య అందరి మొహాల్లోకి వెర్రిగా చూస్తున్నాడు. స్తంభం పక్కనే చతికిలపడి తల బాదుకుంటున్నాడు.**

ఏం చేద్దామా అని ఆలోచిస్తూ ఉండగా పై నుండి ఓ తీయటి పాట వినిపించింది.

"మరకా మురికీ మాయం...
తళతళలాడటం ఖాయం!
ఉతుకుడంటే ఎందుకు భయం...
మేమిస్తాంగా అభయం!!"

బూరయ్య చప్పున తలెత్తి చూశాడు. ఎదురుగా ఉన్న టీవీలో డిటర్జంట్ యాడ్!

తెరమీద, ఓ అందమైన అమ్మాయి నీళ్ళ బక్కెట్టు పుచ్చుకుని రోడ్డు మీద వెళ్తోంది. వెనకాలే కెమేరా పుచ్చుకుని ఇద్దరు పన్లేని సన్నాసులు! ఆ అమ్మాయి, బుద్ధిగా షాపింగ్ చేసుకుంటున్న ఓ తెల్ల చొక్కా ఆయన దగ్గరకెళ్ళి, చొరవగా ఆయన చొక్కా విప్పింది. ఆయన, అసలు జన్మలో ఆడ దాన్నే చూడనంత లేకిగా ఎదవ మొహం వేసుకుని ఆ అమ్మాయినే చూస్తూ చొక్కా విప్పిన సంగతి కూడా గమనించలేదు. ఆ అమ్మాయి చొక్కా చేత్తో పట్టుకుని అటూ ఇటూ చూసింది!

అటూగా పోతున్న ఓ గుండుగాడు, జర్దాకిళ్ళీ నమిలి రోడ్డు పక్కన ఉమ్మ బోయాడు.

"ఆగండాగండి' అంటూ ఆ అమ్మాయి పరుగెత్తుకుంటూ వెళ్ళి, ఆ ఉమ్మును కొంచెం కూడా వేస్టు చేయనివ్వకుండా తెల్ల చొక్కా మీద ఉమ్మించింది. పక్కనే ఉన్న కరెంటు పోలు మీదున్న కాకి, రెట్టేయడానికి ఎడం కాలు పైకెత్తింది. ఆ అమ్మాయి అది గమనించి, గబగబా ఆ చొక్కా తీసుకెళ్ళి ఆ పోల్ క్రింద పరచి నిలబడింది. అలా ఇంకో నాలుగు అడ్డమైన పెంటలూ కలెక్ట్ చేసుకొచ్చాకా, ఆ చొక్కా అక్కడ టేబుల్ మీద పెట్టి, చిరునవ్వుతో రెండే రెండు చిటికెల డిటర్జంట్ బక్కెట్లో వేసి గిల కొట్టింది. చొక్కా ఓనరు చొంగ కారుస్తూ ఆ అమ్మాయివైపే కన్నార్పకుండా చూస్తున్నాడు.

ఆ అమ్మాయి ఆ చొక్కా తీసుకెళ్ళి బక్కెట్లో ముంచింది!

తెరమీద ఓ గడియారం బొమ్మ ప్రత్యక్షం! పది సెకన్లు అయ్యాకా చొక్కా బయటకి తీసింది!

మెరుపులా మిలమిలా మెరిసిపోయే బట్టలు!

కళ్ళు మిరుమిట్లు గొలిపే తెలుపు!

ట్రింగ్ ట్రింగ్...

నేడే కొనండి... "జాదూ" డిటర్జంట్ పౌడర్!

"మరకా మురికీ మాయం... తళతళలాడటం ఖాయం...!"

బూరయ్య ఆనందంతో "ఓర్దేవుడోవ్..." అంటూ పెద్దగా కేక పెట్టాడు. ఆఖరి బస్సు అప్పుడే స్టాండు దాటి బయటకెళ్ళిపోతున్న సంగతి కూడా పట్టించుకోకుండా కిరాణా షాపువైపు పరుగెత్తాడు!

***

"అబ్బబ్బ! అర్ధరాతిరేళ తలుపులూడిపోయేలా ఆ బాదుడేంది... వత్తన్నా" మంగి ఆవలించుకుంటూ వచ్చి తలుపు తీసింది.

"ఇంకా తెల్లారకుండానే అప్పుడే ఎట్టా వచ్చేసినావు మావా? బస్సెలా దొరికినాది?"

"బస్సు కాదులేయే, నడుసుకుంటూ వచ్చేసినా"

"నడిసా... ఏల?"

"డబ్బుల్లేయే..."

"అదేంది యాభై రూపాయలు పట్టుకెళ్ళినావు గందా"

"కర్సైపోయాయే!"

"ఆ... అంత సొమ్ము పోసి ఏం కొన్నావేంది?"

"మరకా మురుకీ మాయెం, తలతలలాట్టం కాయెం! ..." బూరయ్య సంతోషంగా పాడుకుంటూ జేబులోంచి డిటర్జంట్ ప్యాకెట్ తీసి చూపించాడు. వాడి మొహం ఆనందంతో వెలిగిపోతోంది.

మంగి అయోమయంగా చూస్తూ "ఇంతకీ ఎళ్ళిన పనేమైనాది మావా? సింగన్న సేసిండా?" అనడిగింది.



"ఆడి సగాయం ఎందుకులేయే... మనమే ఉతుక్కుంటే పోలే, ఇద్దో ఇదుందిగా..." అంటూ బక్కెట్టూ, నీళ్ళూ, శాలువా తీసుకుని రేవు దగ్గరకెళ్ళాడు.

ఓ రెండు చెంచాల డిటర్జంట్ బక్కెట్లో వేసి "టాట్టడాయ్..." అంటూ శాలువా ముంచబోతూండగా మంగి పరుగెత్తుకుంటూ వచ్చింది. "ఆగు మావా ఆగు..."

"ఏందే?"

"ఎకాఎకి అయ్యగోరి సాలువ ఎందుగ్గానీ ముందీ సీర జాడించి సూడు మావా!" అంటూ బూరయ్య చేతికి చీరిచ్చింది. బూరయ్య వీధిలైటు వెలుగులో ఆ చీరని అటూ ఇటూ తిప్పి చూసి, "మన పెళ్ళిరోజు నేనట్టుకొచ్చిన నెమిలికంటం రంగు సీరలాగుందేటే...?" అన్నాడు.

"ఆ సీరే మావా, ఇద్దో కొంగుకాడ అరటి డాగు పడుండాది!!"

"ఏదో మూల సిన్న డాగు పడినాదని, రంగు రంగుల సీరని టెట్టింగు సేసేత్తావేందే?"

"నా కాడున్న రంగుల సీర ఇదొక్కటే మావా! ఇదిగానీ రంగు దిగిందనుకో, ఆపళంగా అయ్యగోరి సాలువ ఉతకడం మానేద్దాం" అంది.

"ఏడిశావులేయే... అరవై రూపాయలు పోసికొన్న పవుడరు రంగు దిగుద్దా...? సర్లే నీ తుప్తి కోసం ఈ పవుడరు మగిమేందో సూపిత్తా..." అంటూ ఆ చీర నీళ్లల్లో ముంచాడు.

"గమ్మని తియ్యి మావా సూద్దాం..." అంది మంగి ఆతృతగా!

"అప్పుడే కాదే... గడియారపు ముల్లు కుదేపుకొచ్చేదాకా ఆగాల. టీవీలో అట్టాగే సూపింసాడు"

కాస్సేపాగి బూరయ్య నెమ్మదిగా బక్కెట్టులో చెయ్యి పెట్టాడు. "మరకా మురుకీ మాయెం, తలతలలాట్టం కాయెం! ..." పరవశంగా పాడుతూ చీరని బయటకి తీసి ఆశ్చర్యపోయాడు. "అదేందే... మనం ముంచింది నెమిలికంఠం రంగు సీర గందా, ఈ తెల్ల సీర యాడనుంచొచ్చిందే?"

మంగి పైటకొంగుని పరీక్షగా చూస్తూ "ఇది మనదే మావోయ్... ఇద్దో పైట కొంగుకాడ అరటిడాగు అట్టే ఉండాది" అంది ఆశ్చర్యంగా! బూరయ్య నిరాశతో చాకలిబండ మీద కూలబడ్డాడు. మోకాళ్ళ మధ్యన తల పెట్టి విచారంగా కూర్చున్నాడు.

మంగి అతడి భుజం మీద నెమ్మదిగా చెయ్యేసింది "నువ్వే ఇట్టా అయిపోతే ఎట్టా మావా? ఆ సాలువా ఉతకడానికి ఏదో ఉపాయం ఉండే ఉంటాది... ఆలోసింసాలంతే! నువ్వు మనస్సెడితే ఉతకలేని బట్టుంటాదా మావా? ఆ సింగన్నగాడు ఉతికేది నువ్వు ఉతకలేపోడానికి, ఆడేమీ నాలుగు తూర్లు పుట్టిండా ఏంది? నీలాగా ఒక్కమారేగా పుట్టిండు? పెయత్తింసి సూడు మావా!"

బూరయ్య పైకి లేచి ఒళ్ళు విరుచుకున్నాడు. ఇప్పుడు వాడి కళ్ళల్లో నిరాశ లేదు. గబగబా పాకలోకెళ్ళి ఓ నిమ్మకాయా, చాకలి షోడా ప్యాకెట్టూ, ఇంకా ఏవేవో వస్తువులూ తెచ్చుకుని గట్టు దగ్గరకొచ్చాడు.

(మిగతా 38వ పేజీలో)

# జాబ్స్... జాబ్స్... జాబ్స్

## ఎల్.ఐ.సి.హౌసింగ్‌లో అసిస్టెంట్లు

ముంబయిలోని ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**అర్హతలు :** డిగ్రీలో కనీసం 50 శాతం మార్కులు ఉండాలి. కంప్యూటర్ ఆపరేషన్స్ తెలిసి ఉండాలి. వయసు 21 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉండాలి.

**ఎంపిక:** రాత పరీక్ష ఇంటర్వ్యూ ద్వారా రాత పరీక్ష సెప్టెంబరు 19న జరుగుతుంది. దరఖాస్తు : ఆన్‌లైన్ అప్లికేషన్ విధానం, జీతభత్యాలు, రిజర్వేషన్లు, పరీక్ష విధానం ఫీజు తదితర వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు. **చివరి తేదీ : ఆగస్టు 26**
వెబ్‌సైట్: www.lichousing.com

## బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 2060 ఆఫీసర్లు

బ్యాంక్ ఆఫ్ ఇండియా 2060 జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్ (ప్రొబేషనరీ ఆఫీసర్లు) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

వీటిలో జనరల్-1010, ఎస్సీ-300, ఎస్టీ-150, ఓబీసీ-540, పీడబ్ల్యూడీ-60 పోస్టులు ఉన్నాయి. వయసు 21 నుంచి 30సం॥

**అర్హతలు :** కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటే అదనపు గుర్తింపు

**ఎంపిక :** ఆబ్జెక్టివ్ విధానంలో జరిగే రాత పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు. దీన్లో టెస్ట్ ఆఫ్ రీజనింగ్ ఎబిలిటీ, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, జనరల్ అవేర్‌నెస్ ఉంటాయి. తర్వాత డిస్క్రిప్టివ్ టెస్ట్ ఉంటుంది. తుది ఎంపిక ఇంటర్వ్యూ ద్వారా జరుగుతుంది.
**దరఖాస్తు :** కేవలం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ మాత్రమే. దరఖాస్తు విధానం, రిజర్వేషన్లు, జీతభత్యాలు తదితర వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు. చివరి తేదీ : ఆగస్టు 31, రాత పరీక్ష తేదీ : అక్టోబరు 31 వెబ్‌సైట్: www.bankofindia.co.in

## యూబీఐలో 370 పి.ఓ.లు

యూనైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) ప్రొబేషనరీ ఆఫీసర్ల (జె.ఎం.జి. స్కేల్-1) నియామకాలకు అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను కోరుతోంది. ఖాళీలు - 370

ఎంపిక ప్రక్రియ: రాతపరీక్ష ఇంటర్వ్యూల ద్వారా
**అర్హత:** డిగ్రీ లేదా పీజీలో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత కనీసం 6 నెలల కంప్యూటర్ కోర్సులో ఉత్తీర్ణత. వయసు: 21-30 సంవత్సరల మధ్య ఉండాలి.
**దరఖాస్తు రుసుం:** రూ.400. దరఖాస్తు ప్రక్రియ: అభ్యర్థులు వెబ్‌సైట్: www.unitedbankofindia.com ద్వారా దరఖాస్తు చేయాలి. అభ్యర్థికి ఇ-మెయిల్ ఐ.డి.తప్పనిసరిగా ఉండాలి. చివరి తేదీ : **సెప్టెంబరు 8**, రాతపరీక్ష తేదీ : నవంబరు 14

## ఏపీ ట్రాన్స్‌కోలో 26 అకౌంట్స్ ఆఫీసర్లు

ఏపీ ట్రాన్స్‌కో (హైదరాబాద్) జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25 (జోన్లవారీగా హైదరాబాద్-3, వరంగల్-3, విజయవాడ-6, విశాఖ-3, కడప-3, కార్పొరేట్ ఆఫీస్-8)
చివరి తేదీ : **ఆగస్టు 30.** వెబ్‌సైట్: www.aptransco.gov.in, http://aptransco.cgg.gov. in

## నాల్కోలో 139 పోస్టులు

భువనేశ్వర్‌లోని నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ (నాల్కో), పలు పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రెయినీ (124). **అర్హత :** 65 శాతం మార్కులతో ఇంజనీరింగ్. మేనేజ్‌మెంట్ ట్రెయినీస్ 15), అర్హత: డిగ్రీ. **చివరి తేదీ : ఆగస్టు 31,** రాతపరీక్ష తేదీ: సెప్టెంబరు 26.
వెబ్‌సైట్: www.nalcoindia.com

## మిలటరీ కాలేజీలో 23 పోస్టులు

మిలటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్ ఇంజనీరింగ్ (ఎం.సి.ఇ.ఎం.ఇ-సికింద్రాబాద్) పలు పోస్టుల నియామకాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.



**ఖాళీల** సంఖ్య 23. 1. ఎల్.డి.సి-1 **అర్హత:** మెట్రిక్యులేషన్ లేదా తత్సమానం, w.p.m. కు తక్కువ కాకుండా ఇంగ్లీష్ టైప్‌రైటింగ్ లేదా 25 w.p.m. హిందీ టైప్‌రైటింగ్‌లో ఉత్తీర్ణత. వయసు 18-25 ఏళ్లమధ్య ఉండాలి.

## సి.ఐ.ఎస్.ఎఫ్‌లో 1047

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సి.ఐ.ఎస్.ఎఫ్) డ్రైవర్, పారా మెడికల్ విభాగాల్లో 1047 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. డ్రైవర్ (కానిస్టేబుల్/డ్రైవర్) -772 పోస్టులు
డ్రైవర్ కమ్ పంప్ ఆపరేటర్ - 138 పోస్టులు
అర్హతలు : వీటికి కేవలం పురుషులు మాత్రమే దరఖాస్తుచేయాలి. పదో తరగతి పాసై ఉండాలి. హెచ్.ఎం.వి.ఎల్.ఎం.వి. డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. కనీసం 3 సంవత్సరాల అనుభవం ఉండాలి. నిబంధనలకు అనుగుణంగా శారీరక ప్రమాణాలు ఉండాలి.
వయసు: 20 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఎంపిక: మొదట ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, తర్వాత ట్రేడ్ టెస్ట్, రాత పరీక్ష ఉంటాయి. చివరి తేదీ : ఆగస్టు 24.
పారామెడికల్-137 పోస్టులు. వీటిలో స్టాఫ్ నర్సు-2, ఎ.ఎస్.. (ఫార్మాసిస్ట్)-31. ఎ.ఎస్.ఐ. (ఎక్స్‌రే టెక్నీషియన్)-7, ల్యాబ్ టెక్నీషియన్-7, కానిస్టేబుల్ నర్సింగ్ అసిస్టెంట్-77, వార్డ్‌బాయ్-10, ఆయా-3 పోస్టులు ఉన్నాయి.
చివరి తేదీ : సెప్టెంబరు **13**, వెబ్‌సైట్: http://cisf.nic.in

## దూరవిద్యలో బి.ఎడ్ ప్రోగ్రామ్

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ దూరవిద్య విధానంలో పలు కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

సర్వీస్‌లో ఉన్న టీచర్లకు బి.ఇడి. ప్రోగ్రామ్‌ను ప్రకటించారు. ఈ కోర్సులో చేరేందుకు అక్టోబరు 10న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఇతర కోర్సుల్లో ఎం.ఎ. (ఉర్దూ, హిస్టరీ, ఇంగ్లీష్)బి.ఎ. బి.కాం., బి.ఎస్‌సి., డిప్లొమా కోర్సులు (టీచింగ్ ఇంగ్లీష్, జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్), పి.జి.డిప్లొమా ఇన్ మ్యూజియాలజీ అండ్ పి.జి.డిప్లొమా ఇన్ టూరిజం తదితర కోర్సులున్నాయి.

చివరి తేది : సెప్టెంబరు 10. వెబ్‌సైట్: www.manuu.ac.in

## దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా ఇన్‌స్టిట్యూట్

హైదరాబాద్‌లోని అమీర్‌పేట సమీపంలో ఉన్న దుర్గాబాయ్ దేశ ముఖ్ గవర్నమెంట్ ఉమెన్ టెక్నికల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ పాలిటెక్నికల్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

**సబ్జెక్టులు :** సివిల్, ఆర్కిటెక్చర్, కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ కేవలం మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులు. 70 శాతం సీట్లను డి.డబ్ల్యు అండ్ సి.డబ్ల్యు రిజర్వుడ్ కోటా కింద అనాథలు/పాక్షిక అనాథలు/ అభాగ్యులు, ఇతరులకు కేటాయించారు.

**అర్హతలు :** సీప్-2010లో అర్హత పొంది ఉండాలి. మొదటి



ప్రయత్నంలోనే టెన్త్ పాసై ఉండాలి. అభ్యర్థులు ర్యాంక్ కార్డుతో బయోడేటాను పంపాలి.

**చిరునామా :** Smt. Durgabai Deshmukh Government, Women Technical Training Institute, State Home Bus Stop, Yousufguda Road, Ameerpet, Hyderabad-500038. ph: 040-23734410.

## ఉస్మానియా లా కాలేజ్

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ లా పీజీ డిప్లొమా కోర్సులను ప్రకటించింది. వీటిలో సైబర్ లాస్(80 సీట్లు): టాక్సేషన్ అండ్ ఇన్స్యూరెన్స్ లాస్ (80 సీట్లు): ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (80 సీట్లు) ఉన్నాయి. ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ (80 సీట్లు) ఉన్నాయి. **అర్హత :** డిగ్రీ



# విద్యావకాశాలు

ఎంపిక: సెప్టెంబరు 5న జరిగే రాత పరీక్ష ద్వారా దరఖాస్తు ప్రాస్పెక్టస్ వివరాలకు వెబ్‌సైట్: www.osmania.ac.in చివరి తేదీ: ఆగస్టు 28 ఫోన్: 040-27692368

## ఏయూలో దూరవిద్య కోర్సులు..

విశాఖపట్నంలో ఆంధ్రా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పలు కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

**1. ఆరు నెలల సర్టిఫికేట్ కోర్సులు:** ఆఫీస్ ఆటోమేషన్ అండ్ అకౌంటింగ్, ఆఫీస్ ఆటోమేషన్ అండ్ మల్టీమీడియా టెక్నాలజీస్, ఆఫీస్ ఆటోమేషన్ అండ్ ఇంటర్నెట్ టెక్నాలజీస్.

**2. డిప్లొమా కోర్సులు :** డిప్లొమా ఇన్ మ్యూజిక్ (రెండేళ్లు), డిప్లొమా ఇన్ కన్స్యూమర్ ఎడ్యుకేషన్ (ఆరు నెలలు).

**3. పీజీ డిప్లొమా కోర్సులు** (ఇంగ్లీష్ మీడియం మాత్రమే): పీజీ డిప్లొమా ఇన్ కో ఆపరేషన్ అండ్ రూరల్ స్టడీస్, పీజీ డిప్లొమా ఇన్ కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అండ్ అప్లికేషన్స్, పీజీ డిప్లొమా ఇన్ ట్రాన్స్‌లేషన్, పీజీ డిప్లొమా ఇన్ ఫంక్షనల్ ఇంగ్లీష్, పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ ఆఫ్ వాలంటరీ ఆర్గనైజేషన్స్, పీజీ డిప్లొమా ఇన్ కన్స్యూమర్ ఎడ్యుకేషన్, పీజీ డిప్లొమా ఇన్ పబ్లిక్ ఇంట్రెస్ట్, పీజీ డిప్లొమా ఇన్ డిజిటల్ గవర్నెన్స్.

**మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులు :** బీఏ, బీకాం, (తెలుగు, ఇంగ్లీష్ మీడియాల్లో), బీఎస్సీ (ఇంగ్లీష్ మీడియం మాత్రమే)

పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు (రెండేళ్ళు, ఇంగ్లీష్ మీడియంలో మాత్రమే): ఎంఏ (ఇంగ్లీష్, హిందీ, తెలుగు, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, ఫిలాసఫీలతో పాటు ఎమ్మెస్సీ కోర్సులు, రెండేళ్ళ ప్రొఫెషనల్ కోర్సులు కూడా ఉన్నాయి.

## డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాం

మానవ వనరుల మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఎస్ఈఆర్) బీఎస్-ఎంఎస్ డ్యూయల్ డిగ్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. 1. బి.ఎస్.-ఎంఎస్(డ్యూయల్ డిగ్రీ): బయాలజీ, కెమిస్ట్రీ, మేథ్స్, ఫిజిక్స్ ప్రధాన సబ్జెక్టులుగా అయిదేళ్ళ కోర్సు

2. పి.హెచ్‌డి: సైన్స్, మేథ్స్ సబ్జెక్టు విభాగాల్లో

3. ఇంటిగ్రేటెడ్ పి.హెచ్‌డి: (బీఎస్సీ పూర్తయిన విద్యార్థులకు మాత్రమే) చివరి తేదీ : సెప్టెంబర్ 10. వెబ్‌సైట్: www.iiser-admissions.

## అగ్రికల్చరల్ యూనివర్సిటీలో..

హైదరాబాద్‌లోని ఆచార్య ఎన్‌జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీలో దిగువ తెలిపిన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను కోరుతోంది.

పోస్టుల వివరాలు: 1. డీన్ ఆఫ్ పోస్టు గ్రాడ్యుయేట్ స్టడీస్

2. డీన్ ఆఫ్ స్టూడెంట్ ఆఫైర్స్ చివరి తేదీ : ఆగస్టు **31**

వెబ్‌సైట్: www.angrau.net.s

## జెఆర్ఎఫ్

న్యూఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ (సి.ఎస్.ఐ.ఆర్) యూజీసితో కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్‌నకు ప్రకటన విడుదల చేసింది.
ఈ పరీక్షను లెక్చరర్‌షిప్‌కు అర్హతగా పరిగణిస్తారు. పరీక్ష తేదీ: డిసెంబర్ 19. చివరి తేదీ : సెప్టెంబర్ 3. దరఖాస్తు, అర్హతలు, ఎపిక తదితర వివరాల కోసం వెబ్‌సైట్: www.csirhrdg.res.in

## భారతీదాసన్ దూరవిద్యా కోర్సులు

భారతీదాసన్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (2010-11) నోటిఫికేషన్ వెలువడింది.
**ప్రొఫెషనల్ కోర్సులు:** ఎంబీఏ, ఎమ్మెస్సీ (ఐటీ), ఎమ్మెస్సీ (ఈ-కామర్స్), ఎంసీఏ (లేటరల్ ఎంట్రీ ద్వారా రెండవ సంవత్సరంలో అడ్మిషన్ పొందవచ్చు), పీజీ డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్, బీఈడీ (రెండు సంవత్సరాలు)
పీజీ కోర్సులు:ఎమ్మెస్సీ (ఎలక్ట్రానిక్స్), ఎమ్మెస్సీ (కంప్యూటర్ సైన్స్), ఎమ్మెస్సీ (ఫిజిక్స్), ఎమ్మెస్సీ (హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ క్యాటరింగ్ సైన్స్), ఎంకాం (బ్యాంకు మేనేజ్‌మెంట్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, కో ఆపరేషన్, కంప్యూటర్ అప్లికేషన్స్), ఎంఎల్ఐఎస్. దరఖాస్తులను స్టడీ సెంటర్లలో లేదా యూనివర్సిటి సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
**చివరి తేదీ : ఆగస్టు 31** (బీఈడీ కోర్సుకు సెప్టెంబరు 1)
వెబ్‌సైట్: www.bdu.ac.in

## పండిట్‌దీన్‌దయాళ్ పెట్రోలియం వర్సిటీ

పండిట్ దీన్‌దయాళ్ పెట్రోలియం యూనివర్సిటీకి చెందిన స్కూల్ ఆఫ్ లిబరల్ స్టడీస్ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
**కోర్సుల వివరాలు:** ఎం.ఎ. (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్) ఎం.ఎ. (పొలిటికల్ సైన్స్ విత్ ఇంటర్నేషనల్ రిలేషన్స్)
**అర్హత :** ఏదైనా డిగ్రీ. ఎంపిక ప్రక్రియ : రాతపరీక్ష ద్వారా
**దరఖాస్తు :** దరఖాస్తును వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పూర్తి చేసిన దరఖాస్తుతో పాటు Pandit Deendayal Petroleum University పేరిట అహమ్మదాబాద్‌లో చెల్లుబాటయ్యేలా రూ.1200కు డీడీ తీసి పంపాలి.
చివరి తేదీ : ఆగస్టు 30. వెబ్‌సైట్: www.pdpu.ac.in

## ఆంధ్రా యూనివర్సిటీ

ఆంధ్రా యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 2010-11 విద్యా సంవత్సరానికి దూర విద్యా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
1.ఆరు నెలల సర్టిఫికెట్ కోర్సులు: ఆఫీస్ ఆటోమేషన్ అండ్ అకౌంటింగ్: ఆఫీస్ ఆటోమేషన్ అండ్ మల్టీమీడియా టెక్నాలజీస్, ఆఫీస్ ఆటోమేషన్ అండ్ ఇంటర్ నెట్ టెక్నాలజీస్.
2. డిప్లొమా కోర్సులు: డిప్లొమా ఇన్ మ్యూజిక్ (కాల వ్యవధి ఎడ్యుకేషన్ రెండు సంవత్సరాలు): డిప్లొమా ఇన్ కన్స్యూమర్ ఎడ్యుకేషన్: కాల వ్యవధి 6 నెలలు. వీటితోపాటు పీజీ డిప్లొమా కోర్సులు(ఇంగ్లీష్ మీడియం) గ్రాడ్యుయేట్ కోర్సులు: పి.జి.కోర్సులు (ఇంగ్లీష్ మీడియం) ప్రొఫెషనల్ పీజీ కోర్సులు (ఎంపిహెచ్ఆర్ఎం: ఎల్ఎల్ఎం)ఫ బి.ఎడ్/ఎం.ఎ.(ఎడ్యుకేషన్ ఎడిషనల్ మెథడ్స్) తదితరాలున్నాయి. చివరి తేదీ : సెప్టెంబరు 30
వెబ్‌సైట్: www.andhrauniversity.info/sde

## గురుకుల కాలేజీల్లో ముస్లిం మైనార్టీలకు సీట్లు

రాష్ట్రంలోని నాలుగు గురుకుల జూనియర్ కాలేజీల్లో ప్రవేశానికి ముస్లిం మైనార్టీ బాలుర నుంచి ప్రభుత్వం దరఖాస్తులు కోరుతోంది. కాలేజీలు గుంటూరు, కర్నూలు, నిజామాబాద్, హైదరాబాద్‌లలో ఉన్నాయి. సబ్జెక్టులు : ఎం.పి.సి. బై.పి.సి. సి.ఇ.సి.
మీడియం : ఉర్దూ, ఇంగ్లీష్, అర్హతలు: మార్చి 2010లో జరిగిన పదో తరగతి పరీక్షలో కనీసం 45 శాతం మార్కులను మొదటి



ప్రయత్నంలోనే పొంది ఉండాలి. చిరునామా: The Converner, APRJC-CET, APREI Society, III Floor, Gaganvihar, Nampalli, Hyderabad.

## డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో పిహెచ్.డి

పశ్చిమ బెంగాల్‌లోని రామకృష్ణ మిషన్ వివేకానంద యూనివర్సిటీ ఎన్విరాన్‌మెంట్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో పి.హెచ్.డి. ప్రోగ్రామ్ ప్రకటించింది. పురుష అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి. అర్హత : బి.ఎస్‌సి. చివరి తేదీ : సెప్టెంబరు 6
వెబ్‌సైట్: www.krmvu.ac.in

## మధురై కామరాజ్‌లో దూరవిద్యా కోర్సులు

మధురై కామరాజ్ యూనిర్సిటీ దూరవిద్యా విధానంలో పలు కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. కోర్సుల వివరాలు : ఐటీ కోర్సులు : ఎంసీఏ, ఎంసీఏ(లేటరల్ఎంట్రీ), బీసీఏ, బికాం.బీబీఏ, పీజీడీసీఏ. ప్రొఫెషనల్ కోర్సులు: ఎంబీఏ, ఎంకాం, ఎంఏ (లేబర్ మేనేజ్‌మెంట్, టూరిజం మేనేజ్‌మెంట్, అడ్వర్టైజింగ్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్), బాచిలర్ ఆఫ్ జనరల్ లా, బిఎల్ఐఎస్‌సి, ఎంఎల్ఐఎస్‌సి, ఎంఎస్సీ/బీఎస్సీ (టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్) వీటితో పాటు వివిధ రకాల పీజీ డిప్లొమాలు, పీజీ కోర్సులు, అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు, డిప్లొమా కోర్సులను ఆఫర్ చేస్తుంది. దరఖాస్తులను యూనివర్సిటీ స్టడీ సెంటర్లలో పొందవచ్చు. అర్హత ఫీజు తదితర వివరాల కోసం
వెబ్‌సైట్: www.mkudde.org

# టూల్ డిజైనింగ్ కోర్సులో ఉపాధి

ఏ వస్తువు తయారు చేయాలన్నా మౌల్డులు అవసర మవుతాయి. ఖచ్చితమైన కొలతల ఆధారంగా ముందుగా మౌల్డు తయారుచేస్తే ఇక ఆ వస్తువు ఉత్పత్తి సునాయాసమై పోతుంది. రకరకాల వస్తువులను తయారు చేసే సంస్థల విడిభాగాలను ఉత్పత్తి చేసే సంస్థలు మౌల్డులపైనే ఆధారపడి ఉంటాయి. మౌల్డులు తయారు చేసేందుకు అందుకు సంబంధించిన సాంకేతిక ప్రక్రియలు నిర్వహించేందుకు ఉపకరణాలు (టూల్స్) అవసరం. వీటిని రూపొందించేందుకు ఉద్దేశించిన కోర్సు టూల్ డిజైనింగ్.

**టూల్ డిజైనింగ్**

సాంకేతిక విద్య విషయమైన టూల్ డిజైనింగ్ కోసం ఒక సంస్థను ఏర్పాటు చేసిన ఘనత భారతదేశానిదే. ఆసియాలోనే ప్రప్రథమంగా టూల్ డిజైనింగ్ కోసం సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైనింగ్ (సిఐటిడి) పేరిట హైదరాబాద్‌లో ఓ సంస్థ ఏర్పాటైంది. సిఐటిడి నిర్వహించే కోర్సులకు దేశ, విదేశాలలో ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. ఆసియాలోని వివిధ దేశాల నుండి విద్యార్థులు ఇక్కడకు వచ్చి టూల్ డిజైనింగ్ కోర్సు లను అభ్యసిస్తున్నారు. సిఐటిడి పోస్టుగ్రాడ్యుయేషన్, పోస్ట్ డిప్లొమా, డిప్లొమా వంటి మూడు రకాల కోర్సులను ఆఫర్ చేస్తోంది.

**టూల్ డిజైనింగ్ అంటే?**

పెన్ను నుంచి విమానం విడిభాగం వరకు దేన్ని తయారు చేయాలన్నా మౌల్డులు అవసరం. రక రకాల వస్తువులను తయారు చేసే మాన్యుఫాక్చరింగ్ (తయారీ) రంగంలో ఈ మౌల్డుల మీదే ఆధారపడి ఉంది. ఖచ్చితమైన కొలతలకు అనుగుణంగా మౌల్డులు తయారుచేసేందుకు అందుకు సంబంధించిన సాంకేతిక ప్రక్రియలు నిర్వహించేందుకు టూల్స్ (ఉపకరణాలు) అవసరం. వీటిని రూపొందించటమే టూల్ డిజైనింగ్ ప్రధాన విధి. సిఐటిడి ఇందుకు సంబంధించిన శిక్షణా కోర్సులను నిర్వహిస్తోంది.

**ఆసియాలో నంబర్‌వన్**

భారత ప్రభుత్వం యునైటెడ్ నేషన్స్ డెవలప్ మెంట్ ఫండ్, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ల సహకారంతో 1968లో సిఐటిడిని స్థాపించింది. టూల్ డిజైనింగ్‌కు సంబంధించిన ఆసియాలో ప్రప్రథమ సంస్థ ఇదే. 1970లో ప్రభుత్వం ఈ సంస్థను సొసైటీగా మార్చి ఈ లక్ష్యాల సాధనకు స్వయం ప్రతిపత్తి ఇచ్చింది.

చిన్నతరహా పరిశ్రమలలో పనిచేస్తున్న సాంకేతిక పనివారికి టూల్స్, జిగ్స్, ఫిక్చర్స్, డైలు, మౌల్డ్స్, ప్రెస్‌టూల్స్, క్యాడ్,క్యామ్, లోకాస్ట్ ఆటోమేషన్ మొదలైన వాటి డిజైనింగ్, తయారీ, ఉపయోగాలలో శిక్షణ ఇవ్వడం.

చిన్నతరహా పరిశ్రమలకు వివిధ ప్రక్రియలకు సంబంధించిన టూల్స్ డిజైనింగ్‌లో సలహా సంప్రదింపులు సేవలు అందించడం.

పరిశ్రమలకు ఈ రంగంలో అవసరమయ్యే టూల్స్‌ను పరిమిత సంఖ్యలో తయారుచేసి అందించడం, స్థాపించిన లక్ష్యాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చేందుకు సిఐటిడి



మూడురకాల కోర్సులు అందిస్తోంది.

1. రెగ్యులర్ కోర్సులు, 2.షార్ట్‌టర్మ్ కోర్సులు, 3.పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా వారి ప్రాంగణంలో నిర్వహించే శిక్షణా కార్యక్రమాలు. వీటిలో మొదటి రెండు రకాల కోర్సులలో ప్రవేశపరీక్ష ఆధారంగా అడ్మిషన్లు లభిస్తాయి. మూడో రకం కోర్సులను సంస్థల కోరికపైనే సిఐటిడి నిర్వహిస్తోంది. మొదటి రెండురకాల కోర్సుల వివరాలు

**రెగ్యులర్ కోర్సులు:** మొత్తం మూడురకాల రెగ్యులర్ కోర్సులు న్నాయి.

1. పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సు ఇన్ టూల్ డై అండ్ మౌల్డు డిజైనింగ్ (పిజిటిడి): ఇది ఎంటెక్ కోర్సుకు సమానం. బిఇ మెకానికల్, బిఇ (ప్రొడక్షన్) అభ్యర్థులు అర్హులు. కోర్సు కాలవ్యవధి ఒకటిన్నర సంవత్సరాలు. వయోపరిమితి 30 సంవత్సరాలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు, మాజీసైనికులకూ వయో పరిమితిలో అయిదు సంవత్సరాల సడలింపు ఉంది. మరో ఏడు సీట్లను పరిశ్రమలు స్పాన్సర్ చేసిన అభ్యర్థులకు కేటాయించారు.

2. పోస్ట్ డిప్లొమా కోర్స్ ఇన్ టూల్ డిజైన్ (పిడి టిడి): మొత్తం సీట్లు 20. స్పాన్సర్డ్ అభ్యర్థులకు మరో నాలుగు సీట్లు ఉన్నాయి. కాలవ్యవధి ఒక సంవత్సరం. అరవైశాతం మార్కులతో మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా ఉన్న అభ్యర్థులు అర్హులు. వయో పరిమితి 27 సంవత్సరాలు. సడలింపు పైన పేర్కొన్న విధంగా ఉంటుంది.

3. డిప్లొమా కోర్స్ ఇన్ టూల్ మేకింగ్ (డిటిఎం): మొత్తం సీట్లు 20. వయోపరిమితి 25 సంవత్స రాలు. సడలింపులు పైవిధం గానే ఉంటాయి. మొదటి మూడు సంవత్సరాలు అభ్యర్థే శిక్షణ ఖర్చు భరించాలి. నాలుగో సంవత్సరంలో స్టయిపెండ్ లభిస్తుంది.

**ఎంపిక విధానం**

అభ్యర్థులు అఖిల భారతస్థాయి ఎంట్రన్స్ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఎంట్రెన్స్‌లో పిజిటిడి అభ్యర్థులకు రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపరు కాలవ్యవధి రెండు గంటలు. మొదటి పేపర్‌లో స్ట్రెంగ్త్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ మెషీన్స్, వర్క్‌షాప్ టెక్నాలజీ, మెట్రాలజీ అండ్ ఇన్‌స్పెక్షన్ ఉంటాయి. రెండో పేపర్‌లో ఇంజినీరింగ్ డ్రాయింగ్ ఉంటాయి. మొదటి పేపర్‌లో 25శాతం ప్రశ్నలు అబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటాయి. పిడిటిడి కోర్సుకు కూడా రెండు పేపర్లుంటాయి. కాలవ్యవధి ఒక్కో పేపరుకు రెండు గంటలు.

**దరఖాస్తులు:** Superintendent (Trg), Central Institute of Tool Design. Balanagar, Hyderabad-500037

**షార్ట్‌టర్మ్ కోర్సులు**

సాంకేతిక రంగంలో ఉద్యోగాలు చేస్తున్న వారిని దృష్టిలో ఉంచుకొని సిఐటిడి ఈ కోర్సులను రూపొందించింది. విధి నిర్వహణలో నైపుణ్యాన్ని పెంచుకొనేందుకు, సాంకేతిక విజ్ఞానంలో వస్తున్న నూతన పోకడలను తెలుసుకొనేందుకు అభ్యర్థులకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. చాలా మంది ఈ కోర్సులు చేసి వృత్తిపరంగా ఎంతో లబ్దిపొందారు.

పాఠకులకు ఒక మనవి. కెరీర్‌కు సంబంధించిన మీ అమూల్యమైన అభిప్రాయాలను ఈ చిరునామాకు పంపాలి. స్పందన, కెరీర్ డెస్క్ వార్త జాతీయ దిన పత్రిక,లోయర్ ట్యాంక్ బండ్, హైదరాబాద్ - 500080, E-mail: career@vaartha.com

# కామెంట్

## వాడేవిధానాన్ని బట్టి

విద్యార్థులకు సెల్‌ఫోన్లు లాభమా? నష్టమా? అంటే అది వారు ఉపయోగించుకునే విధానాన్ని బట్టి ఉంటుంది. సెల్‌ఫోన్‌లో ఇంటర్నెట్ సౌకర్యం ఉంటే తమకు కావలసిన సమాచారాన్ని పొందవచ్చు. అత్యవసర సమయాల్లో, ఆపదలో ఉన్నప్పుడు సెల్‌ద్వారా వెంటనే సమాచారాన్ని పంపి విపత్కర పరిస్థితుల నుంచి క్షేమంగా బయటపడవచ్చు. తల్లిదండ్రులకు ఏదన్నా సమాచారాన్ని అందించడానికి ఉపయోగపడే సాధనం సెల్‌ఫోన్. దాన్ని ఉపయోగించే విధానాన్నిబట్టే ఫలితం ఉంటుంది



**- ఎస్.ఎం.సుభాని, గుంటూరు జిల్లా**

## కళాశాలల్లోకి నిషేధించాలి

సెల్‌ఫోన్లను దేవాలయాల్లోకి తీసుకురాకూడదని నిషేదించినట్లుగానే కళాశాల్లోకి తీసుకురాకూడదని నిషేధం విధించాలి. ఇలాచేస్తే వారు ఇతర వ్యాపకాలపైకి మళ్లకుండా పాఠాలపై శ్రద్ధపెట్టే అవకాశం ఉంటుంది. అలాకాకపోతే ఎస్ఎమ్ఎస్‌లు చదువుకోవడం, ఎస్ఎమ్ఎస్‌లు చేయడం, పాటలు వినడం వంటి కార్యక్రమాలను చేస్తూ చదువుపై అశ్రద్ధ వహిస్తారు. కనుక పాఠశాల, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను సెల్‌ఫోన్లతో క్లాసులోకి అనుమతించకూడదని నా అభిప్రాయం.



**- ఆదినాయారణ, కడప జిల్లా**

## వ్యక్తి అభివృద్ధికి దోహదం

విద్యార్థుల్లో సెల్‌ఫోన్ల సంస్కృతి నానాటికీ ఎక్కువవుతోంది. కుటుంబబాధ్యుల పరామర్శలు, విద్యావిషయాలకు కాకుండా పక్కదోవపడుతోంది. అమ్మాయిలు, అబ్బాయిలు ఛాటింగ్ చేసుకోవడానికి దీన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. దీంతో విద్యార్థులకు ఇతర విషయాలపట్ల ఉన్న శ్రద్ధతో చదువులో ఏకాగ్రతను కోల్పోతున్నారు. ఇలా వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ప్రేమ, ఆకర్షణలకులోనై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వ్యక్తి అభివృద్ధే దేశాభివృద్ధి అనే నిజాన్ని తెలుసుకొని విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశలను వమ్ముచేయకుండా, ఇతర ప్రలోభాలకు లోనుకాకుండా సెల్‌ఫోన్లను మంచికి వాడటానికి ప్రయత్నించండి.



**- లయన్ మాచన్న, అనంతపురం జిల్లా**

## సెల్ గురించి మీరే ఆలోచించాలి

సాధారణంగా విద్యార్థులు ఎప్పుడు పడితే అప్పుడు ఎక్కడ పడితే అక్కడ సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ కనిపిస్తున్నారు. కళాశాలకు వెళ్లి చదువుకునే వారికి ఇన్నిమాటలు ఏమిటని అనిపిస్తుంది. ఈ విషయంలో తల్లిదండ్రులదే తప్పు వారికి సెల్ అవసరం ఉందా అని గమనించి కొనాలి. ఇంటికి దగ్గరలో ఉన్న కళాశాలలో, ఇంటికే బస్సువచ్చి కళాశాలకు తీసుకువెళ్లే వారికి సెల్‌ఫోన్లు అవసరం లేదు. ఏదన్నా సమాచారం కావాలన్నా, సమాచారం చెప్పాలన్నా ఆ కళాశాల ఫోన్‌నెంబర్, బస్సునెంబర్లు ఉంటాయి కనుక విషయం మనకు చేరుతుంది. దీన్ని తల్లిదండ్రులు గుర్తిస్తే పిల్లలు చదువుపై శ్రద్ధ వహిస్తారు



**- జి. కృష్ణారావు, తూ.గోదావరి జిల్లా**

## మాయలో పడకండి

సెల్‌ఫోన్ వాడకంలో విద్యార్థులదే పైచేయిగా ఉంది. వందలో 80 మంది విద్యార్థులే ఉంటున్నారు. విద్యార్థులు ఈ సెల్‌ఫోన్ల మాయలోపడి అనేక ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారు. అసభ్యకర ఎస్ఎమ్ఎస్‌లు, సెల్‌ఫోన్‌లో ఉన్న ఇంటర్నెట్ ద్వారా అసభ్యకర సినిమాలు చూడటం మూలంగా అనేక కొత్త సమస్యలను తెచ్చుకుంటున్నారు. చదువుపై కన్నా ఇతర వ్యాపకాలపై దృష్టిమరలుస్తున్నారు. కళాశాలకువెళ్లే సమయంలో బస్టాండుల్లో నిలబడి బస్సు వచ్చే విషయాన్ని కూడా పట్టించుకోకుండా మాట్లాడటం, అబ్బాయిల బైక్‌మీద కూర్చుని పిచ్చాపాటి మాట్లాడుకుంటూ షికార్లలో తిరగడం వంటివి చేస్తున్నారు. సెల్‌ఫోన్లను పట్టుకొని ఫలానాచోట కలుసుకుందాం అని కలుసుకోవడం, సినిమాలకు, హోటళ్లకు వెళ్లడం వంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారు నేటి విద్యార్థులు. కొన్నిసందర్భాలలో ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని గమనించకుండా ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఏదన్నా మితిమీరితే ప్రమాదమే అన్న విషయాన్ని విద్యార్థులు గ్రహిస్తే మంచిది.



**- యం.రెడ్డిరాము, చిత్తూరు జిల్లా**

## జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

విద్యార్థులు సెల్‌ఫోన్లు వాడటం వల్ల జీవితంపై అధికంగా ప్రభావం పడుతుంది. ఒక తేనె కుండలో ఒక చుక్కనీరు కలిపితే ఎలా పాడవుతుందో కళాశాల విద్యార్థులు సెల్‌వాడటం వంటిది కూడా అలాంటిదే. దీన్ని వాడకాన్ని నివారించాలంటే ఇంట్లో తల్లిదండ్రులు, కళాశాలలో ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలి. ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలకు ఎటువంటి మెసేజ్‌లు వస్తున్నాయి, వీరు ఎటువంటి మెసేజ్‌లను పంపుతున్నారు, రోజుకు ఎన్నికాల్స్ చేస్తున్నారు, ఎవరెవరికి చేస్తున్నారు అన్న విషయాలను పట్టించుకోవాలి. లేకపోతే కొన్ని సందర్భాలలో జీవితం నాశనమయ్యే ప్రమాదం ఉంది. ఇటీవల కాలంలో సెల్ ఒక ఫ్యాషన్ సింబల్‌గా మారిపోయింది. తిండిలేనివాడు కూడా సెల్‌ను ఉపయోగిస్తున్నాడు అంటే ఇది మనిషి మీద ఎటువంటి ప్రభావాన్ని చూపుతుందో ఇట్టే అర్థమవుతుంది.



సెల్‌ను ఎక్కువగా వాడటం వల్ల ఆరోగ్యపరంగా సమస్యలు వస్తున్నాయని డాక్టర్లు చెబుతున్నారు. దీన్నికూడా గమనంలో ఉంచుకొని విద్యార్థులు అవసరానికి మించి సెల్‌ఫోన్లను వాడకపోవడం మంచిది.

**- జె.శివకృష్ణ, మహబూబ్‌నగర్ జిల్లా**

ఈ శీర్షికలో విద్య, సామాజిక రంగాలకు సంబంధించి మేం ఎంపిక చేసిన అంశంపై మీ అభిప్రాయం రాయవలసి ఉంటుంది. అందులో ఉత్తమ అభిప్రాయాలను ప్రచురిస్తాం. మీ వ్యాఖ్యలు సూటిగా, స్పష్టంగా ఉండాలి.

**అంశం : విద్యార్థులకు సెల్‌ఫోన్లు వల్ల లాభమా? నష్టమా?**

నిబంధనలు : మీ అభిప్రాయాలు 10 వాక్యాలలోపు ఉండాలి. మీ పాస్‌పోర్టు సైజు కలర్ ఫోటో తప్పనిసరిగా జతచేయాలి. పూర్తి చిరునామా రాయాలి.

చిరునామా: కామెంట్, కెరీర్ డెస్క్,
వార్త తెలుగు జాతీయ దినపత్రిక, డోర్ నెం.396,
లోయర్ ట్యాంక్‌బండ్, హైదరాబాద్-500 080

# వస్త్ర పరిశ్రమలో అద్భుత కెరీర్



వస్త్ర ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచం లోనే అగ్రగామిగా వెలుగొందుతోంది. మనదేశం నుంచి విదేశాలకు అయ్యే ఎగుమతులలో సింహభాగం వస్త్ర పరిశ్రమదే. 1999-2000 సంవత్సరంలో వస్త్ర ఎగుమతులు 40వేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయని అంచనా. 2009-2010వ సంవత్సరంలో ఇది రెట్టింపు అయ్యింది. అంతేకాదు మొత్తం భారత పారిశ్రామికరంగ ఉత్పత్తులలో వస్త్ర పరిశ్రమ 20శాతాన్ని ఎగుమలలో 38 శాతాన్ని ఆక్రమిస్తున్న దంటే ఈ పరిశ్రమ విలువేమిటో అర్థం చేసుకోవచ్చు. మరో ముఖ్య విషయమే మంటే వస్త్ర పరిశ్రమ దాదాపు మూడుకోట్ల మందికి ఉపాధిని కల్పిస్తోంది.

భారతదేశపు వస్త్రాలు అనాదిగా దేశవిదేశాలలో ఎంతో ప్రఖ్యాతి పొందాయి. అటు మగ్గాలపై నేసే సంప్రదాయ వస్త్రాల తోనూ, ఇటు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన మిల్లు వస్త్రాలతోనూ ఎంతో వైవిధ్యభరితమై ఉంది. మరొకవైపు విద్యుచ్ఛక్తితో నడిచే మగ్గాలు, వికేంద్రీకరణ చెందుతున్న చిన్నతరహా పరిశ్రమలకు ప్రాతినిథ్యం వహిస్తున్నాయి. అంతేకాదు, వస్త్రాల తయారీలో ఉపయోగించే రసాయనాలు, సంబంధిత ఇతర పరికరాల తయారీలో నిమగ్నమైన అనుబంధ పరిశ్రమలెన్నో ఈ రంగంపై ఆధారపడి ఉన్నాయి.

ప్రసిద్ధ మిల్లులు స్థాపించిన పరిశోధన విభాగాలే కాకుండా, వివిధ కో-ఆపరేటివ్ రీసెర్చ్ అసోసియేషన్లు కూడా వస్త్ర రంగంలో విస్తృతమైన పరిశోధనలను చేపడుతున్నాయి. అవి అహమ్మదాబాద్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ రీసెర్చ్ అసోసియేషన్, (కోయంబత్తూరు), నార్తర్న్ ఇండియా టెక్స్‌టైల్ రీసెర్చ్ అసోసియేషన్, (ఘజియాబాద్), సిల్క్ అండ్ ఆర్ట్‌సిల్క్ మిల్క్ రీసెర్చ్ అసోసియేషన్ అండ్ వూల్ రీసెర్చ్ అసోసియేషన్ (థానే). విశ్వరూపం దాల్చిన వస్త్ర పరిశ్రమలో ఉపాధి అవకాశాలూ అధికంగానే ఉంటాయన్నది కాదన లేని నిజం. వస్త్రరంగానికి చెందిన వివిధ అంశాలను విద్యగా అభ్యసించిన వారికి సహజంగానే ఇక్కడ ప్రాధాన్యం అధికం.

**మూడు విభాగాలు**

బి.టెక్, బి.ఎస్.సి., బి.ఇ., బి.టెక్స్- పేర్లు ఇలా విభిన్నంగా ఉన్నా, వస్త్ర విజ్ఞానాన్ని అందించే డిగ్రీ కోర్సులను స్థూలంగా మూడు విభాగాలుగా వర్గీకరించవచ్చు. 1.టెక్స్‌టైల్ టెక్నాలజీ. 2.టెక్స్‌టైల్ ఇంజినీరింగ్ 3. టెక్స్‌టైల్ కెమిస్ట్రీ.

**టెక్స్‌టైల్ టెక్నాలజీ:** ఇందులో బట్ట తయారీ, ఉత్పత్తి, తయారైన వస్త్రాలకు తుది రూపాన్ని ఇవ్వడం, వస్త్రాలను ఉపయోగించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలైన అంశాలుంటాయి. పత్తి, ఊలు, పట్టులాంటి ప్రసిద్ధమైన ముడిసరుకుతో తయారైన ఉత్పత్తుల దగ్గరి నుంచి నూలు వడకడం, రసాయనాలను ఉపయోగించడంతో పాటుగా, ధరించేందుకు సిద్ధంగా ఉండే (రెడీమేడ్) వస్త్రాల తయారీలో చోటుచేసుకొనే ప్రతీవంశం టెక్స్‌టైల్ టెక్నాలజీ పరిధిలోకి వస్తోంది. టెక్స్‌టైల్ టెక్నాలజీలో ఉండే సబ్జెక్టులు-టెక్స్‌టైల్ ఫైబర్స్, టెక్స్‌టైల్ మెకానిజం, ఫ్యాబ్రిక్ మాన్యుఫ్యాక్చరింగ్, యార్న్‌మాన్యుఫాక్చరింగ్, కెమికల్ ప్రాసెసింగ్, టెక్స్‌టైల్ టెస్టింగ్ అండ్ నిట్టింగ్‌లు. వీటితోపాటు కంప్యూటర్లను ఉపయోగించడం, ఇతర నిర్వహణాత్మక అంశాలు కూడా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్‌లో టెక్స్‌టైల్ టెక్నాలజీని గ్రాడ్యుయేషన్ స్థాయిలో అందిస్తున్న ఏకైక విశ్వవిద్యాలయం ఉస్మానియా వర్సిటీ. దీనికి ఎంపిక ఎంసెట్ ఆధారంగా జరుగుతుంది. కోర్సులో పైన పేర్కొన్న సబ్జెక్టులను బోధిస్తారు. గ్రాడ్యుయేషన్ స్థాయిలో టెక్స్‌టైల్ టెక్నాలజీ కోర్సును అందించే యూనివర్సిటీలన్నింటిలోనూ దాదాపు ఇవే సబ్జెక్టులు ఉంటాయి. కోర్సులో ఆఖరి రెండు సెమిస్టర్లకూ విద్యార్థులు అడ్వాన్స్‌డ్ స్థాయిలో అభ్యసించాలనుకొనే సబ్జెక్టును ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. కెమికల్ ప్రాసెసింగ్, సిఎడి/సిఎఎం/, మాన్‌మేడ్ ఫైబర్ టెక్నాలజీ, ఫ్యాబ్రిక్ ఫార్మేషన్, యార్న్ ఫార్మేషన్‌లలో విద్యార్థి అభిరుచికి అనుగుణమైన సబ్జెక్టును ఎంపిక చేసుకోవచ్చు. ఈ ప్రధాన సబ్జెక్టులన్నీ టెక్స్‌టైల్ పరిశ్రమలలో పనితీరుకు అనుగుణంగా ఉండేవే. ఉద్యోగాన్ని కల్పించగల ప్రత్యేక సబ్జెక్టులుగా వీటిని తీర్చిదిద్దారు.

**టెక్స్‌టైల్ ఇంజనీరింగ్:** వస్త్రాలను తయారు చేసే భారీ యంత్ర సామాగ్రిని అధ్యయనం చేసే అంశాలు దీని పరిధిలోకి వస్తాయి. టెక్స్‌టైల్ ఇంజినీరింగ్ ప్రాథమికంగా యంత్రాల రూపకల్పన అభివృద్ధి, వాటి తయారీ/ ఉత్పత్తి, స్థాపన, పనితీరు, నిర్వహణ వంటి అంశాలతోనే ప్రధానంగా ముడిపడి ఉంటుంది.

అయినప్పటికీ టెక్స్‌టైల్ ఇంజినీర్‌కి వస్త్రాల నేత, ప్రాసెసింగ్, ఫినిషింగ్ వంటి వివిధ అంశాలకు సంబంధించిన పూర్తి అవగాహన ఉన్నప్పుడే అందుకు తగిన యంత్రపరికరాలను రూపొందించగలుగుతాడు. టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో టెక్స్‌టైల్ మెషీన్ డిజైనింగ్, థియరీ ఆఫ్ మెషినరీ, ఇంజినీరింగ్ మెకానిజం సబ్జెక్టులను బోధిస్తారు. టెక్స్‌టైల్ ఇంజినీరింగ్ కొంతవరకూ మెకానికల్ ఇంజినీరింగ్‌తో సంబంధం కలిగి ఉంటుందని చెప్పొచ్చు.

**టెక్స్‌టైల్ కెమిస్ట్రీ:** ఈవిభాగం ముడి నూలుకు, వస్త్రాలకు రంగువేయడం, బ్లీచింగ్ చేయడం, రసాయనిక ప్రక్రియల ద్వారా వాటిని మరింత నాణ్యంగా, అందంగా తీర్చిదిద్దడం మొదలైన అంశాలతో కూడి ఉంటుంది. నూలుకు సంబంధించిన పరిజ్ఞానాన్ని అందించడంతోనే టెక్స్‌టైల్ కెమిస్ట్రీ అధ్యయనం ప్రారంభమవుతుంది.

అన్ని విధాలా మంచి అవకాశాలు: గృహావసరాల దగ్గర నుంచి అంతరిక్షంలో పరిశోధనలు సాగించే వ్యోమనౌకల తయారీ దాకా వస్త్రం అవశ్యకత ఎంతైనా ఉంది. వ్యోమనౌకల తయారీలో వస్త్రం కూడా ఉపయోగపడుతుందన్నది మనకి తెలిసిన నిజం. అంతవరకు ఎందుకు, మనం నిత్యం కళ్ళార్పకుండా చూసే టీవీ స్క్రీన్ (పోక్సీగ్లాస్) తయారీలో టెక్స్‌టైల్ పాత్ర ఉంది. ఆత్మరక్షణార్థం రాజకీయ నాయకులు ధరించే బుల్లెట్ ప్రూఫ్ షర్టులు సైతం అరామిడ (సాలీడు జాతికి చెందిన పురుగు నుంచి తయారుచేసే)నూలు నుంచి తయారవుతాయి. రైళ్లు, రోడ్లు, ఓడరేవులలో జియోటెక్స్‌టైల్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. న్యూక్లియర్ రియాక్టర్ల తయారీలో సైతం గ్లాస్ ఫైబర్ గౌన్స్, పారాచ్యూట్‌ల తయారీలో నైలాన్ ఉపయోగపడతాయి. న్యూక్లియర్ రియాక్టర్ల తయారీలో సైతం గ్లాన్ ఫైబర్ గౌన్స్, పారాచ్యూట్‌ల తయారీలో నైలాన్ ఉప యోగపడతాయి. దైనందిన జీవితంలోనూ టెక్స్‌టైల్ ప్రాముఖ్యం పెరుగుతున్నందున టెక్స్‌టైల్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ ప్రోగ్రాముని పూర్తి చేసుకున్నవారికి ఎన్నో ఉజ్వల అవకాశాలుంటాయని చెప్పొచ్చు. టెక్స్‌టైల్ రంగంలో సుశిక్షితులైన ఉద్యోగుల అవశ్యకత నానాటికీ పెరుగుతున్నా దేశం మొత్తంమీద సంవత్సరానికి కేవలం 150 మంది గ్రాడ్యుయేట్లే ఈ రంగంలోకి ప్రవేశిస్తున్నారు.

ఈ రంగంలో ప్రవేశించిన వారికి నిరుద్యోగం ఉండదనే చెప్పొచ్చు. టెక్స్‌టైల్‌లో బోధనను ఎంపిక చేసుకొని ఇంజినీరింగ్ సబ్జెక్టులో లెక్చరర్లుగా రాణించేందుకు కూడా నెట్ అర్హత పొందనవసరం లేదు. బోధనే కాకుండా టెక్స్‌టైల్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణులైన వారు మిగతా ఇంజినీర్లతో సమానంగా జూనియర్ ఇంజినీర్లు, మాన్యుఫాక్చరింగ్ ట్రెయినీలుగా నియమితులు కావచ్చు. వీరికి రూ. 10వేల నుంచి 20వేల వరకూ వేతనం లభిస్తోంది. వస్త్ర పరిశ్రమలో ప్రాధాన్యాన్ని సంతరించుకొనే ఏవిభాగం, పరిశ్రమలోనైనా ఉదాహరణకి నూలు వడకడం, నేత అద్దకం మొదలైన వాటన్నింటిలోనూ ఉపాధి అవకాశాలు ఎన్నో ఉంటాయి.

**స్త్రీలకు అవకాశాలు:** వస్త్ర పరిశ్రమలోని ఉద్యోగాలు పురుషు లకు మాత్రమే అనువైనవన్నది కేవలం అపోహమాత్రమేనని ఈ రంగంలో మహిళలకున్న ప్రత్యక అవకాశాలు రుజువు చేస్తున్నాయి. వస్త్ర పరిశ్రమలో అమలులో ఉన్న పద్ధతుల విశ్లేషకులుగానూ, వస్త్ర పరిశ్రమ పరిశోధన, అభివృద్ధి సంస్థలలో రీసెర్చ్ అసిస్టెంట్‌లుగానూ, ఫ్యాషన్ డిజైనర్లుగానూ మహిళలు రాణించే అవకాశం ఉంది. టెక్స్‌టైల్ విద్యను అభ్యసించిన వారికి నిరుద్యోగ సమస్య ఎదురుకాదని చెప్పడానికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఉద్యోగం చేయాలనే ఆసక్తిలేనివారు వివిధ ఆర్థిక సంస్థలు బ్యాంకులు ఇచ్చే రుణాలతో 20 మగ్గాల వరకూ స్థాపించుకునేందుకు ప్రణాళికను రూపొందించుకోవచ్చు. రోజుకి ఒక్క మగ్గం నుంచి దాదాపు 100 మీటర్ల వస్త్ర ఉత్పత్తి అవు తుంది. మీటరుకు 2 రూపాయల చొప్పున అంచనా వేసినా రోజుకి 200 రూపాయల చొప్పున నెలకి లభించే ఆదాయం 6000 రూపాయలపై మాటే.

**విద్యావకాశాలు:** ఇంతటి ప్రాముఖ్యం ఉన్న వస్త్ర రంగంలో వివిధ స్థాయిలలో విద్యావకాశాలను అందిస్తున్న సంస్థల వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పాలిటెక్నిక్‌లు టెక్స్‌టైల్‌లో డిప్లొమా అందిస్తున్నాయి. ఇవికాక, గుంటూరులోని గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ, డిప్లొమా ఇన్ టెక్స్‌టైల్ టెక్నాలజీని ఎస్ఎస్‌సి ఉత్తీర్ణులకు అందిస్తోంది.

టెక్స్‌టైల్ టెక్నాలజీ (బి.బి./.బి.టెక్): ఉస్మానియా వర్సిటీ (ఆంధ్రప్రదేశ్), మహర్షి దయానంద్ వర్సిటీ (హర్యానా), బెంగళూరు వర్సిటీ (బెంగళూరు), గుల్బర్గా వర్సటీ (కర్ణాటక), కర్ణాటక వర్సిటీ ఆఫ్ బోంబే (ముంబాయి), మరాఠ్వాడా వర్సిటీ (మహారాష్ట్ర), శివాజీ వర్సిటీ (మహారాష్ట్ర), అన్నా వర్సిటీ (తమిళనాడు), భారతీయార్ వర్సిటీ (పిఎస్‌జి కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ) తమిళనాడు, కాన్పూర్ వర్సటీ (యు.పి), వర్సిటీ ఆఫ్ కలకత్తా (కోల్‌కత), గుజరాత్ వర్సిటీ (గుజరాత్).

**టెక్స్‌టైల్ ఇంజినీరింగ్:** కువెంపు వర్సిటీ (కర్ణాటక), అమరావతి వర్సిటీ (మహారాష్ట్ర), ఎంఎస్ వర్సిటీ ఆఫ్ బరోడా, టెక్స్‌టైల్ కెమిస్ట్రీలో బి.టెక్., మహర్షి దయానంద్ వర్సిటీ (హర్యానా), డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, వర్సిటీ ఆఫ్ బోంబే, శివాజీ యూనివర్సిటీ (మహారాష్ట్ర), కాన్పూర్ యూనివర్సిటీ (యు.పి).

**పి.జి.కోర్సులు:**ఎం.ఎస్ వర్సిటీ ఆఫ్ బరోడా (ఎం.టెక్స్ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్ అండ్ టెక్స్‌టైల్ అండ్ సైన్సెన్, మహర్షి దయానంద్ వర్సిటీ, భివాని (హర్యానా), బెంగళూరు వర్సిటీ (ఎంటెక్-టెక్స్‌టైల్), డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ, వర్సిటీ ఆఫ్ బాంబే (ఎంఎస్సీ టెక్నాలజీ)-టెక్స్‌టైల్స్ కెమిస్ట్రీ, విజెటిఐ, వర్సిటీ ఆఫ్ బాంబే, ముంబయి (మాస్టర్ ఆఫ్ టెక్స్‌టైల్స్), పిఎస్‌జి కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ-కోయంబత్తూరు (తమిళనాడు) (ఎం.టెక్. టెక్స్‌టైల్ టెక్నాలజీ)

**డిప్లొమా కోర్సులు:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్ లూమ్ టెక్నాలజీ, (యుపి), ఎంఎస్ వర్సిటీ ఆఫ్ బరోడా (టెక్స్‌టైల్ కెమిస్ట్రీలో పి.జి డిప్లొమా -బిఎస్‌సి ఉత్తీర్ణులు అర్హులు) దిసిల్క్ అండ్ ఆర్ట్ సిల్క్, మిల్ రీసెర్చ్ అసోసియేషన్, ముంబయి (డిఎంఎఫ్ఎం-డిప్లొమా ఇన్ మాన్ మేడ్ ఫైబర్ మాన్యుఫాక్చర్- ఎస్ఎస్‌సి ఉత్తీర్ణులు అర్హులు)

■ కెరీర్ డెస్క్







## గైడెన్స్ కౌన్సెలింగ్

# కెరీర్ సైకాలజీ

హిప్నో కమలాకర్
కౌన్సెలింగ్ సైకాలజిస్ట్

# జీవితంలో ఏదో ఒకటి సాధించాలి

**ప్ర:నేను మంచిగా చదివాను. కాని ఎందులోనూ విజయం సాధించలేకపోతున్నాను. కలిసిరావడంలేదు. నిరాశ పెరిగిపోతోంది. అందరూ తిడుతున్నారు. సలహా చెప్పగలరు.**

**- రాధిక, నెల్లూరు**

జ: విజయం... కలిసి వచ్చే సంఘటనల సమస్వయం కాదు. ఒకసారి ఆటల్లో బాగా ఆడిగెలుచుకునే కప్పు అంత కంటే కాదు. అది ఒక నిరంతర పురోగమన పంథాలో సాగే ఓ జీవన ప్రక్రియ. జీవించి వుండటానికి ఆహారం, శ్వాసక్రియ ఎంత అవసరమో... విజయం సాధించడానికి సాధన కూడా అంతే అవసరం.

**ప్ర: నాకు 23 సంవత్సరాలు కాని ఎప్పుడూ నా జీవితం గూర్చి ఆలోచించనేలేదు. అలా చేసినందు వలన ఇప్పటికే నా జీవితంలో చాలా కాలయవపన జరిగింది. ఇపుడు నా జీవితంలో ఏదో ఒకటి సాధించాలి. ఒక మంచి ఉద్యోగం చేయాలి అనే తపన మొదలైంది.**

**- పి శ్రీనివాస్, ఖమ్మం**

జ: మీ పట్ల మీకు గల సమున్నత భావాలు, సమర్థనా భావాలు రెండూ రెండు కరదీపికలుగా ఉపయోగపడి విజయసాధన మార్గంలో దారి చూపిస్తాయి. సాధించాలి అంటున్నారు. దాని కోసం ఏ ప్రయత్నం చేస్తారో పరిశీలించండి. ఆత్మ గౌరవం, అత్యున్నత భావాలు అనుకున్న దానిని నిర్భయంగా వెలిబుచ్చే సమర్థనా భావాలు ఎందరినో మహనీయులుగా మలచింది. బలమైన నమ్మకం తోడుగా ఉండాలి. అది పొందడానికి మీరు అర్హులేనని, తగిన యోగ్యత మీకు కలదని విశ్వాసం ఏర్పడాలి.

**ప్ర: మా అక్క ప్రవర్తన విపరీతంగా వుంది. ఆమె ఏ సమయంలో ఎలా వుంటుందో తెలియదు. కొంచెంసేపు మామూలుగా ఉంటుంది. వెంటనే కోపగించుకుంటుంది. తనమాటే వినాలనుకుంటుంది. ఒక్కసారిగా విరుచుకు పడుతుంది. నేనంటే అసూయా ద్వేషాలు బాగా పెరిగిపోయాయి. మా అక్క ప్రవర్తన వల్ల మేమందరం సమస్యల పాలవు తున్నాం. పరిష్కారాన్ని సూచించండి.**

-ఎస్.సునీత, మెదక్

జ: మీ అక్క తీవ్రమైన మానసిక రుగ్మతకు లోనవుతోంది. ఇదొక అసాధారణ పరిస్థితి. ఆమె మనసులో అనుక్షణం మార్పులు రావడంతో మిమ్మల్ని ఇబ్బంది పెడుతోంది. ఇలాంటి సిబ్లింగ్ రైవల్రీ సమస్య నుంచి నివారణ కోసం వెంటనే ఒక సైకియాట్రిస్ట్‌ను సంప్రదించ డం మంచిది. ఆమెను పరీక్షించి సమస్యను తెలుసుకుని మందులతోను కౌన్సెలింగ్ తోను చికిత్స చేసి నయం చేస్తారు.

**ప్ర: 9 తరగతి చివరిలో నాలో ఉత్సాహం తగ్గిపోయి చదువులో కూడా వెనకంజ వేస్తున్నాను. దేని మీద ఆసక్తి కలగడం లేదు. నాకు పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆశ. అంతే కాకుండా నాలో చురుకుతనం లోపించి మూడీగా తయారయ్యాను దయచేసి నాకు సలహా ఇవ్వండి.**

**- ఎన్.శ్రీనివాస్, తిరుపతి**

జ: బలమైన పాజిటివ్ సెల్ఫ్-ఇమేజ్‌ను గురించి మీరు ఉన్నతంగా భావించు కోగలగటమే మీ విజయానికి పునాది అవుతుంది. ఇష్టపడి అర్థ చేసుకోని చదువుకుంటే దానంతటదే ఆసక్తి పెరుగుతుంది. టైమ్ ప్రకారం తినడం, కొత్తవి నేర్చుకోవటం చేస్తే మీలో చురుకుదనం పెరుగుతుంది. మననుకు హాయిగా అన్పించే పనులు చేయటం ఆహ్లాదకరంగా ఉంటే పనులను చేయటం మంచివే కాని మనసుకు నచ్చే పనులు అనే పదాలను జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. మీరు చదువుని ప్రేమిస్తే విజేతలవుతారు. విద్యార్థి దశలో విజయం సాధించాలంటే చదువు మీకు సర్వం కావాలి. అదే మీ ప్రాణం కావాలి. అప్పుడే మీరు అనుకున్న విధంగా బాగా చదవగలరు. గుర్తు పెట్టుకోగలరు.

ప్ర: నేను ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాను. నేను అంత అందంగా ఉండను కాలేజీకి వెళ్ళాలంటే సిగ్గు భయంగా ఉంటుంది. దాతో ఎవరితోను మాట్లాడలేక పోతున్నాను. సరిగ్గా చదవ లేకపోతున్నాను సలహాచెప్పగలరు.

**- కరుణశ్రీ, విజయనగరం**

జ: మీ రేపటి రూపానికి మీరే మేకప్. మీ రూపం లో ఏయేలోపాలున్నాయో మిగిలిన అందరికన్నా మీకే ఎక్కువగా బాగా తెలుసు. కాబట్టి రూపాన్ని మీరే మలుచుకోండి. ఎలావుంటే బాగుంటుందో బ్యూటీషియన్ సలహాల తీసుకోండి. ఎలా వుంటే బాగుంటారో మిమ్మల్ని మీరు కావల్సిన ప్రయోజకత్వాన్ని అందించే ఒక అద్భుతమైన రూపంగా మలుచుకోవటానికి, మార్చుకోవటానికి ఇదివరకే మీతో వున్న మంచి లక్షణాలను బయటకు తీయండి. వాటికి మరిన్ని వన్నెలు దిద్దండి. అవి మరింత ప్రకాశవంతం కావడం వల్ల మీ రూపం మెరిసి పోవడమే కాదు, మీ ఆత్మ విశ్వాసం పెరగడానికి దోహదమవుతుంది. అందం కన్న, విజ్ఞానం ముఖ్యం దానిని పెంపొందించుకోవడానికి ప్రయత్నించండి. అప్పుడు మీకు మీరే మరింత అందం గా కనిపిస్తారు. ముఖంలో ఉండే నవ్వే అందంగా కన్పించేలా చేస్తుంది. ఎప్పుడు సంతోషంగా ఉండేలా పనులు చేయండి. జోక్స్ పుస్తకాలు. వ్యక్తిత్వ పుస్తకాలు చదవండి.

**4.నేను డిగ్రీ చదువుతున్నాను. బాగానే చదువుతాను. డిగ్రీ అయినాక సివిల్స్ రాసి గొప్పవ్యక్తి కావాలనుంది. సలహా చెప్పగలరు.**

**- శ్రీనివాస్, మహబూబ్‌నగర్**

జ: పుట్టుకతోనే ఎవ్వరూ గొప్ప వ్యక్తులు కారు. మీ అవసరాలను, కోరికలను గుర్తించి, మీ మనోభావాలను ఒడిసి పట్టుకోని వాటిని సంతృప్తి పరచగలమనే నమ్మకాన్ని కలిగించడం ద్వారా గొప్ప వ్యక్తి కాగలరు. మీరు గొప్ప వ్యక్తి కావాలనుకుంటే నిర్ద్వంద్వంగా కావచ్చు. ఎవరూ మిమ్మల్ని ఆపలేరు. మీరు ఏదైతే కావాలనుకుంటున్నారో దానికోసం తపన పడండి. కొత్తకొత్త విషయాలను అవగాహన చేసుకోండి. చదువు మీదే దృష్టి పెట్టండి.

**మీకు ఎదురయ్యే మానసిక, ఇతర సమస్యలకు సంబంధించిన ప్రశ్నలను కెరీర్ సైకాలజీ శీర్షికకు పంపండి. ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్ హిప్నోకమలాకర్‌గారు మీ సమస్యలకు పరిష్కారం తెలుపుతారు.మీరు పంపాల్సిన చిరునామా:**
కెరీర్ సైకాలజీ, కెరీర్ డెస్క్, వార్త తెలుగు జాతీయ దినపత్రిక, డోర్‌నెం.396, లోయర్ ట్యాంక్ బండ్, హైదరాబాద్-500080

# ఎడ్యుకేషనల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్



ఎ. మాలతి
ఎడ్యుకేషన్ కౌన్సెలింగ్

**వి. అజయ్‌కుమార్, మెదక్**

ప్ర: నాకు EAMCET లో 53,000 ర్యాంక్ వచ్చింది. నేను ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చేయాలని అనుకుంటున్నాను. హైద్రాబాద్‌లోని కాలేజీల వివరములు, ఫోన్ నెంబర్లు తెలియ చేయండి.

జ: భవిష్యత్‌లో ఎంతో ఉపయోగకరమైన ఎయిరోనాటికల్ ఇంజనీరింగ్ కోర్స్ ఎంచుకున్నందుకు అభినందనలు. EAMCET-2010 లో వెబ్ కౌన్సెలింగ్ ద్వారా మాత్రమే మీరు సీటు పొందాలి. కానీ మీకు ఇష్టమైన, మీకు నచ్చిన కాలేజీలో ఖచ్చితంగా సీటు వస్తుందని ఊహించవద్దు. మీరు రాసిన Option form నుండి ఏదైనా ఒక కాలేజీలో సీటు మాత్రం తప్పనిసరిగా వస్తుంది. ఆ వచ్చిన సీటు మీకు నచ్చకపోయినా నిరాశ చెందకుండా ఇష్టంగా చదవండి. మీరు Web counselling Registration కి వెళ్ళినపుడు ఆ Centre లో మీకు మొత్తం ఇంజనీరింగ్ కాలేజీలకు, కోర్సులకు సంబంధించిన పుస్తకం ఇస్తారు. అందులో నుంచి ANE లో సంబంధించిన కాలేజీలను వాటి CODE ను గుర్తించి మీ Option form లో వాటిని ముందుగా Fill చేయండి. మీ జీవితాశయం నెరవేరుతుంది. గుడ్‌లక్. కాలేజీ ఫోన్ నెంబర్ల కొరకు ప్రయత్నించడం అనవసరం.

**పేరు రాయలేదు**

ప్ర: నేను B.Com చేశాను. Hotel Mangament చేయాలని ఉంది. వివరాలు తెలియచేయండి.

జ: మీరు డిగ్రీ పూర్తి చేశారు. కనుక MBA in Tourism and Hospitality Managment Course చదవండి. Hotel Management చేయలనే మీ కోరిక నెరవేరుతుంది. ఈ కోర్సుకై Hyderabad, Gauchibowli లోని NITHM-National Institute of Tourism & Hospiality Management ను సంప్రదించండి.

**రమేష్, వరంగల్**

ప్ర: నేను ఇంటర్ పాసయ్యాను. మాది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం. కానీ ఏ రకమైన రిజర్వేషన్లు లేవు. ఉన్నత చదువులకు స్తోమతలేదు. ఆల్ ఇండియా లెవెల్ అకౌంటింగ్ టెక్నీషియన్ కోర్సు చేయాలని ఉన్నది. వివరాలు తెలియచేయండి.

జ: మీరు Institute of Cost & Works Accountants of India (ICWA) వారు అందించే ఉపాధి కోర్సు, సర్టిఫికేట్ ఇన్ అకౌంటింగ్ టెక్నీషియన్ (CAT) చేయండి. దీనికి అర్హత ఇంటర్‌పాస్ ఈ కోర్సు వల్ల మీకు అకౌంట్స్ నిర్వహణ పై సమగ్ర అవగాహన ఏర్పడుతుంది. ఎన్నో కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కూడా ఉంటాయి. డిగ్రీ పూర్తి చేస్తే బ్యాంక్ ఉద్యోగం కూడా వస్తుంది.

**అమూల్య, ఆదిలాబాద్**

ప్ర: నేను 8వ తరగతి చదువుతున్నాను. నాకు NTSE స్కాలర్‌షిప్ గురించి వివరాలు చెప్పండి.

జ: NTSE అంటే నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్. ఈ పరీక్షను NCERT నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్, న్యూ ఢిల్లీవారు నిర్వహిస్తారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా నిర్వహించే ఈ పరీక్షలో వెయ్యి మందిని ఎంపికచేస్తారు. ఎంపికైన విద్యార్థులకు, వారు చదవదలచుకున్నంతవరకు అంటే పిహెచ్‌డి వరకు నెలకు రూ.500 చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తారు. ఈ సంవత్సరం దరఖాస్తులకు ఆఖరితేదీ 31-8-2010. ఇతర వివరాలకు www.ncert.nic.in చూడండి.

**ఎలిజబెత్, మెదక్**

ప్ర: నేను (BZC) డిగ్రీ పూర్తి చేశాను. పీజీలో సీటు రాలేదు. Beauty Course చేయాలని ఉన్నది.

జ: ఇటీవల సౌందర్య సంరక్షణ పట్ల యువతనుండి ముదిమి దాకా మక్కువ బాగా పెరిగింది. మీరు Anoos వారు అందిస్తున్న M.Sc. cosmetology కోర్సులో చేరండి. ఈ కోర్సు మీరు పూర్తి చేసిన తరువాత JNTU వారి నుండి మీకు Certificate లభిస్తుంది.

**రమ్య, హైదరాబాద్**

ప్ర: నేను B.Sc. Microbilotogy పూర్తి చేశాను. నాకు హైద్రాబాద్‌లో Bioinformatics కోర్సు అందిస్తున్న సంస్థల గురించి తెలియచేయండి.

జ: హైదరాబాద్‌లో P.G. Dip.in Bio Informatics Course ను IICT అంటే Indian Institute of Chemical Technology, Habsiguda, Regular Course ద్వారా Osmania University వారు Distance Education ద్వారా అందిస్తున్నారు. ఇతర వివరాలకు www.iict.org, www.Osmania.nic.in Websites చూడండి.

## వికలాంగుల బోధించడానికి కోర్సు

**శ్రీలక్ష్మి, ఘటకేసర్**

ప్ర: నేను ఇంటర్ పాస్ అయ్యాను. టీచర్ అవాలని కోరిక. DIETCET లో మంచి ర్యాంక్ రాలేదు. వికలాంగుల బోధించడానికి కోర్సు సూచించండి.

జ: మీరు సికింద్రాబాద్‌లోని NIMH National Institute for Mentally Handicapped వారు అందిస్తున్న డిప్లొమా కోర్సులలో Early Childhood Special Education Diploma Course చేయండి. ఈ కోర్సు Andhra Mahilasabha, విద్యానగర్‌వారు కూడా అందిస్తున్నారు.

# కరెంట్ అఫైర్స్ వీక్లీ రౌండప్



## ఆగస్టు 10



- సమగ్ర బాలల సంరక్షణ పథకం (ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్) పేరుతో అనాథ పిల్లలకోసం ప్రభుత్వం ఓ వినూత్న పథకాన్ని చేపట్టబోతోంది. ఈ పథకాన్ని ఐసీడీఎస్ పర్యవేక్షిస్తుంది.
- సెబీ, ఐఆర్‌డీఏల వంటి నియంత్రణ సంస్థల మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించడం కోసం తాత్కాలిక ఏర్పాటుకు వీలు కల్పించే బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఆర్థికరంగంలోని వివిధ నియంత్రణ సంస్థల మధ్య తలెత్తే వివాదాల పరిష్కారం కోసం విత్తమంత్రి నాయకత్వంలో ఒక సమిష్టి యంత్రాంగం ఏర్పాటుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది.



- ప్రతిష్ఠాత్మక రాజీవ్‌గాంధీ జాతీయ సద్భావన పురస్కారానికి ఈ ఏడాది ప్రముఖ ఇస్లామిక్ పండితుడు, రచయిత మౌలానా వహీయుద్దీన్ ఖాన్ ఎంపికయ్యారు. మతసామరస్యం, శాంతికోసం కృషిచేసి చేసినందుకు ఈ పురస్కారం ఇస్తున్నారు.

## ఆగస్టు 11



- రాష్ట్రంలోని ప్రధాన ప్రాంతాల్లో అతిథి గృహాలను సాధారణ మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉం డే హోటళ్ల తరహాలో బీవోటీ ప్రాతిపదికన నిర్మించాలని నిర్ణయించినట్లు రోడ్లు-భవనాల శాఖ మంత్రి గల్లా అరుణకుమారి తెలిపారు.
- దేశంలో అత్యవసర పరిస్థితులు, విపత్తు నిర్వహణకు ఓ బహుళ కమ్యూనికేషన్ వ్యవస్థను పూణెకు చెందిన టెలికాం ఇంజనీరు ప్రతిపాదించారు. దీనికి డయల్ 2611 అని నామకరణం చేశారు. జాతీయ అత్యవసర టెలిఫోన్ నంబరు వ్యవస్థగా (ఎన్ఈటీఎన్ఎస్) దీన్ని వ్యవహరిస్తారు.



- మాతా అమృతానందమయి మఠం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఓ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయనున్నారు. దీనికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తుందని ముఖ్యమంత్రి కె.రోశయ్య హామీ ఇచ్చారు.
- తిరుమలలో ప్లాస్టిక్ వినియోగంపై పూర్తిస్థాయి నిషేధం విధిస్తున్నట్లు రాష్ట్ర పర్యావరణ, అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పారు. ప్లాస్టిక్ సంచుల పరిమాణాలతో నిమిత్తం లేకుండా నిషేధాన్ని అమలు చేయాలని సీఎం చెప్పారన్నారు.

## ఆగస్టు 12



- నదీజలాల పంపిణీకి సంబంధించి తలెత్తుతున్న వివాదాల కారణంగా రాష్ట్రాల సరిహద్దుల్లో ఉద్రిక్తతలు నెలకొంటున్నాయని రాష్ట్ర డీజీపి గిరీష్ కుమార్ ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రాలు నిఘా సమాచారం ఇచ్చి పుచ్చుకోవడం ద్వారా వీటిని నివారించవచ్చని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల డీజీపీల సదస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని పై విదంగా స్పందించారు.



- వ్యవసాయరంగంలో ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న పురోగతిని రాష్ట్ర వ్యవసాయ మంత్రి ఎన్. రఘువీరారెడ్డి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్‌కు వివరించారు. 2004 నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో అమలవుతున్న వ్యవసాయ పథకాలగురించి తెలియజెప్పారు.

## ఆగస్టు 13

- శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మరో ఐదు థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. వీటి మొత్తం సామర్థ్యం 3054 మెగావాట్లు. ఇందులో విజయవాడ ఎంపీ లగడపాటి రాజగోపాల్‌కు చెందిన ల్యాంకోసంస్థ వెయ్యి మెగావాట్ల థర్మల్ కేంద్రానికి దరఖాస్తు చేసింది.
- పుదుకోట్టై జిల్లా సెంగలూరు గ్రామంలో చేపట్టిన తవ్వకాల్లో లోహయుగం నాటి ఆధారలు అనేకం లభ్యమయినట్లు పురావస్తు శాఖ పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాల్లో తొలిసారిగా లోహయుగం నాటి ఆధారాలు లభ్యమయినట్లు పేర్కొంది.



- రాష్ట్ర అటవీశాఖ అరుదైన ప్రపంచ రికార్డును స్థాపించింది. ప్రపంచంలో ఇప్పటివరకు ఎక్కడా లేని విధంగా ఒక్క రోజులో 24లక్షల మొక్కలను నాటిన ఘనతను సొంతం చేసుకుంది. ఈ రికార్డు గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కే అవకాశం ఉందని అటవీశాఖ మంత్రి గాదిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.
- తమ భూభాగాన్ని భారత వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలకు అనుమతించబోమని కచ్చితమైన హామీ ఇస్తేనే పాకిస్తాన్‌తో చర్చలు పునరుద్ధరిస్తామని విదేశాంగ శాఖ మంత్రి ఎస్.ఎం.కృష్ణ స్పష్టం చేశారు. 2004 నుంచి నిరంతరాయంగా చర్చలు జరుగుతున్నాయని, ముంబయి దాడుల తర్వాత అవి పూర్తిగా నిలిచిపోయాయన్నారు.

## ఆగస్టు 14

• నిబంధనలు ఉల్లంఘించినందుకు గత 20 నెలల్లో దేశవ్యాప్తంగా 585 బిఇడి కళాశాలల గుర్తింపును నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) రద్దుచేసిందని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి కపిల్ సిబాల్ రాజ్యసభలో ప్రకటించారు.

• కొన్ని సంస్థలు విద్యను జూదంగా మారుస్తున్నాయని, ఈ ధోరణి వాంఛనీయం కాదని ముఖ్యమంత్రి రోశయ్య పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ సీనియర్‌నేత జి.వెంకటస్వామికి చెందిన బీఆర్ అంబేద్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ నూతన భవనాన్ని సీఎం ప్రారంభించారు.



• భారతీయ వైద్యమండలి చట్టాన్ని సవరించడానికి ఉద్దేశించిన బిల్లు-2010 ని ఆరోగ్యశాఖ మంత్రి గులాంనబీ ఆజాద్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు.



• అమెరికా అధ్యక్షుడు బారక్ ఒబామా వీసా రుసుము పెంపునకు ఉద్దేశించిన సరిహద్దు భద్రతా బిల్లుపై సంతకం చేశారు. దీనిద్వారా వచ్చిన ఆదాయాన్ని సరిహద్దుల పటిష్టతకు ఉపయోగిస్తామని ప్రకటించారు. ఈ బిల్లువల్ల హెచ్1బి, ఎల్1లకు చెందిన కొన్ని విభాగాల వీసాల రుసుమును 2000 డాలర్ల మేరకు పెరుగుతాయి.



• నిర్బంధ ఓటింగ్‌ను అమలు చేయలేమని కేంద్ర న్యాయశాఖ మంత్రి వీరప్పమొయిలీ స్పష్టం చేశారు. నిర్బంధ ఓటింగ్‌ను సమర్థిస్తూ చర్చకొచ్చిన ఓ ప్రైవేటు బిల్లుపై పార్లమెంటులో మాట్లాడుతూ పై విధంగా స్పందించారు.

## ఆగస్టు 15

• మావోయిస్టులు హింసామార్గం వీడి చర్చలకు రావాలని రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ పిలుపునిచ్చారు. అవినీతిని సహించరాదని, సుపరిపాలనతోనే జాతి అభివృద్ధి వేగవంతం అవుతుందని 64వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పై విధంగా ప్రసంగించారు.





• ఆఫ్ఘాన్ రాజధాని కాబూల్‌లో ఇండియన్ మెడికల్ మిషన్ సభ్యులు ఉంటున్న హోటల్‌పై ఫిబ్రవరిలో జరిగిన దాడిలో ఉగ్రవాదులతో పోరాడి 10మంది సహచరుల ప్రాణాలు కాపాడిన మేజర్ లయిష్రామ్ జ్యోతిన్ సింగ్(37)కు దేశంలోనే అత్యున్నత సైనిక అవార్డు అశోకచక్రను ప్రభుత్వం ప్రకటించింది.



• దేశ సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి కాపాలా కాస్తున్న సైనికులకు గోధుమలు, బియ్యం, కూరగాయలు, టీ పప్పుధాన్యాలతో పాటు ఇతర వస్తువుల నాణ్యతను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర రక్షణ మంత్రి ఆంటోని తెలిపారు. తీవ్రవాద వ్యతిరేక ఆపరేషన్లు, 12వేల అడుగులకు పైగా ఎత్తులో పనిచేస్తున్న సిబ్బందికి ప్రత్యేక రేషన్లు అందించేందుకు నిబంధనను రూపొందించినట్లు తెలిపారు.

• ఢిల్లీలోని ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 12వ తరగతి చదువుతున్న అమన్‌జోతి సింగ్, సాహిల్ వాధ్వా అనే ఇద్దరు విద్యార్థులు ఒక కొత్త ఆస్టరాయిడ్‌ను కనుగొన్నారు.



• అమెరికా స్ప్రింట్ స్టార్ టైసన్ గే లండన్‌లో జరిగిన డైమండ్ లీగ్ మీట్‌లో వందమీటర్ల రేసును 9.78 సెకన్లలో పూర్తిచేసి ఈ ఏడాది అత్యుత్తమ సమయాన్ని నమోదు చేసిన క్రీడాకారుడిగా నిలిచాడు.

## ఆగస్టు 16



• కొత్త పథకాలను తెచ్చే ఆలోచనచన లేదని ఉన్నవాటిలో అవినీతి, అలసత్వం, రచనా లోపాలను సరిదిద్ది వాటిని ప్రజలకు సరిగ్గా అందించడమే ధ్యేయమని ముఖ్యమంత్రి రోశయ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రసంగిస్తూ పైవిధంగా తెలిపారు. ఈ లక్ష్యాలను సాధించడానికి ప్రజలూ సహకరించాలి. ఉదాసీనత అనేది ప్రజా జీవనాన్ని దెబ్బతీసే భయంకరమైన రుగ్మత అని అంబేద్కర్ చెప్పిన భావాన్ని విశ్వసిస్తానని రోశయ్య అన్నారు.



• అంతర్జాతీయ మానవహక్కుల సంస్థ ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ భారత్‌పై ఎక్కువగా దృష్టిసారించనున్నట్లు ఆ సంస్థ కొత్త సెక్రటరీ జనరల్ సలీల్ షెట్టి వెల్లడించారు. ఆమ్నెస్టీ సంస్థకు ఒక భారతీయుడు సారథ్యం వహించడం ఇదే తొలిసారి.

• సంఘటిత, అసంఘటిత రంగాల్లోని కార్మికుల కోసం మహారాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. రాష్ట్రంలోని నాలుగున్నర కోట్ల మంది కార్మికులకు బ్యాంకు సేవలను అందుబాటులోకి తెచ్చేలా పథకాన్ని రూపొందించింది. మహాశ్రామ్‌గా పిలిచే ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్‌చవాన్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రారంభించారు. ఇలాంటి పథకాన్ని చేపట్టిన తొలి రాష్ట్రంగా మహారాష్ట్ర నిలుస్తుంది.

• కామన్‌వెల్త్ క్రీడలకోసం ఆస్కార్ గ్రహీత, స్వరమాంత్రికుడు ఏఆర్ రెహ్మాన్ స్వరపరిచిన గీతానికి ప్రధాని మన్మోహన్‌సింగ్ నేతృత్వంలోని మంత్రిబృందం ఆమోదం తెలిపింది.

# ఎమిటి బిజినెస్ స్కూల్

ఆధునిక సౌకర్యాలతో మేనేజ్‌మెంట్ విద్య బోధిస్తున్న అరుదైన విద్యాసంస్థలలో ఎమిటి బిజినెస్ స్కూల్ (ఎబిఎస్) ఒకటి. ఢిల్లీకి సమీపంలోని నోయిడాలోనే ఉత్తమ విద్యా సంస్థగా వినుతికెక్కింది. ఈ సంస్థ ఎంబిఎ డిగ్రీకి సమానంగా ఆఫర్ చేస్తున్న పిజి ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ కోర్సుకు బహుళ ఆదరణ లభిస్తోంది. సంస్థ కోసం 15 ఎకరాల స్థలంలో అత్యాధునిక డిజైన్లు, సౌకర్యాలతో నిర్మించారు. రిఫరెన్స్, ఇండెక్సింగ్, బిబ్లియోగ్రఫీ, ఫొటో కాపీయింగ్ సౌకర్యాలున్న లైబ్రరీ స్కూలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడు తుంది. హాస్టల్ వసతి కూడా ఉంది. ప్లేస్‌మెంట్ సెల్ ఈ స్కూలు ప్రత్యేకత. ఈ సెల్ పరిశ్రమలతో, వ్యాపార సంస్థలతో, బహుళజాతి సంస్థలతో, పబ్లిక్ సెక్టార్ కంపెనీలతో ఎప్పటికప్పుడు సత్సం బంధాలు కొనసాగిస్తూ విద్యార్థులకు ఉద్యోగావ కాశాలు కల్పించేందుకు కృషి చేస్తుంది. వివిధ దేశాలలో కంపెనీలు, ప్లేస్‌మెంట్ ప్రొఫెషనల్‌తో ఈ సెల్ సంబంధం కలిగి విద్యార్థులకు సహాయం చేస్తుంది.

**ఎబిఎస్ మేనేజ్‌మెంట్‌లో రెండేళ్లు**

పిజి డిప్లొమోకు అభ్యర్థులు కనీసం 50 శాతం అగ్రిగేట్ మార్కులతో బ్యాచిలర్స్ డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఇంగ్లీషులో ప్రావీణ్యం ఉండాలి. ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ సెంటర్ ఫర్ మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ (ఎఐఎంఎ, సిఎంఇ) నిర్వహించే మేనేజ్ మెంట్ అప్టిట్యూడ్ టెస్ట్ (ఎంఎటి) ఉత్తీర్ణులై ఉండాలి. ప్రైవేట్, పబ్లిక్ సెక్టార్ కంపెనీలు లేదా ప్రభుత్వం సంస్థలు స్పాన్సర్ చేసే అభ్యర్థులు కనీసం రెండేళ్ల అనుభం కలిగి ఉండాలి. అయితే కొన్ని నందర్భాలలో ఈ నిబంధనకు కొంత మినహా యింపు ఇచ్చే అవకాశం ఉంది. విదేశీయులు, ఎన్ఆర్ఐలు, వర్కింగ్ మేనేజర్లు, ఎగ్జి క్యూటివ్‌లు, ప్రభుత్వ అధికారులు, స్పాన్సర్డ్ అభ్యర్థులు, జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న యూనివర్సి టీని, ఇన్ స్టిట్యూషన్‌లలో గ్రాడ్యుయేట్/ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయిలో తొలిపది ర్యాంకులు పొందినవారు మ్యాట్ రాయాల్సి న అవసరం లేదు.

**ఎంపిక:** ప్రతి దరఖాస్తునూ అడ్మిషన్ అథా రిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. అకడమిక్ రికార్డు, ఇతర అర్హతలు, మ్యాట్ ప్రతి (నిబంధన వర్తించే వారికి మాత్రమే), గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూల ఆధా రంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**స్కాలర్‌షిప్‌లు:** ప్రతిభ, చదవాలనే ఆసక్తి ఉండి ఆర్థిక పరిస్థితులు సహకరించని అభ్యర్థులను ఆర్థికంగా ఆదుకొనేందుకు ఎబిఎస్ స్కాలర్‌షిప్ పథకం అమలు చేస్తోంది.

**కోర్సు గురించి:** రెండేళ్ల ఈ ప్రోగ్రాములో తొలి సంవత్సరాంతంలోని వేసవి సెలవులను ప్రాక్టికల్, ప్రాజెక్టు వర్కుల కోసం వినియోగించాలి. పరిశ్రమలు, వ్యాపార సంస్థలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లలో ఈ సెలవులను గడపవలసి ఉంటుంది. తొలి సంవత్సరంలో (మూడు టర్మ్‌లు) ఫౌండేషన్ కోర్సు ఉంటుంది. ఇందులో మేనేజ్‌మెంట్‌కు సంబంధిం చిన ప్రధాన డిసిప్లెయిన్‌ల ప్రాథమిక సూత్రాలు, మూలభావాలు, మేనేజీరియల్ ఎఫెక్టివ్‌నెస్, విశ్లేషనాత్మక మెళకువలు బోధిస్తారు.

**బోధనాంశాలు:** 1. ఆర్గనైజేషనల్ బిహేవియర్ 2. మేనేజీరియల్ ఎకనమిక్స్, 3. మార్కెటింగ్ మేనేజ్‌మెంట్ 4. క్వాంటిటేటివ్‌బీ టెక్నిక్స్ ఫర్ మేనేజ్‌మెంట్, 5. ఇండియన్ ఎకనమిక్ అండ్ సోషల్ ఎన్విరాన్ మెంట్, 6. హ్యూమన్ టెక్నాలజీ, వాల్యూస్ ఎథిక్స్, 7. ప్రొడక్షన్ అండ్ ఆపరేషన్స్ మేనేజ్ మెంట్, 8. కంప్యూటర్స్ ఇన్ మేనేజ్ మెంట్, 9. మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ అండ్ కంట్రోల్, 10. మేటీరియల్స్ మేనేజ్‌మెంట్, 11. ఎకనమిక్ పాలసీ అండ్ ఎనాలసిస్, 12. హ్యూమన్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్, 13. ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ అండ్ ఎనాలసిస్, 14. మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్, 15. లీగల్ యాస్పెక్ట్స్ ఆఫ్ బిజినెస్, 16. మేనేజీరియల్ కమ్యూనికేషన్, 17. ఎంట్రిప్రెన్యూర్ షిప్ డెవలప్‌మెంట్, 18. ఇన్నోవేషన్ అండ్ క్రియేటివిటీ ఇన్ మేనేజ్‌మెంట్. రెండో సంవత్సరం (మూడో టెర్మ్‌లు)లో దిగువ సూచించిన పాఠ్యాం శాలు ఉంటాయి. బిజినెస్ పాలసీ, ఆపరేషన్స్ రీసెర్చ్, టోటల్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్ మేనేజ్‌మెంట్, మేనేజింగ్ లిబరలైజేషన్ ఛాలెంజెస్, డెసిషన్ సపోర్ట్ సిస్టమ్స్, ఇండియన్ హెరిటేజ్ అండ్ మేనేజ్‌మెంట్, 8 పబ్లిక్ సెక్టార్ మేనేజ్‌మెంట్, ఈస్టర్న్ స్టయిల్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్, స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ మేనేజ్‌మెంట్,



ప్రాఫిట్ సెంటర్ మేనేజ్‌మెంట్, ఇంటర్నేషనల్ బిజినెస్ నెగోసియేషన్స్, కార్పొరేట్ మెర్జర్స్ అండ్ ఎక్విజిషన్స్, పబ్లిక్ సిస్టమ్స్ మేనేజ్‌మెంట్. ఇవి కాకుండా విద్యార్థులు మేనేజ్‌మెంట్‌లో సంబంధిత అంశంలో స్పెషలైజేషన్ పొందేందుకు చివరి రెండు టెర్మ్‌లలో ఒక్కో టెర్మ్‌కు మూడు ఎలక్టివ్స్ చదవవలసి ఉంటుంది.

**స్పెషలైజేషన్ ఏరియాలు**

మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, ఫైనాన్స్ మేనేజ్ మెంట్, ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్. మేనేజ్‌మెంట్ కోర్సులోని ప్రతి అంశంలోని ప్రాథమిక సూత్రాలను విద్యార్థు లకు కూలంకషంగా వివరించేందుకు ఎబిఎస్ ఎంపిక చేసిన పాఠ్య పుస్తకాల నుంచి రిఫరెన్స్ పుస్తకాల నుంచి పాఠాలను ఎంపిక చేసింది. నిజ జీవితంలో బిజినెస్, మేనేజ్‌మెంట్‌లకు సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకు నేందుకు, విశ్లేషణ శక్తిని పెంచుకునేందుకు కేస్ స్టడీస్ నిర్వహిస్తుంది. విద్యార్థులు తమ అనుమా నాలు నివృత్తి చేసుకొనేం దుకు తమ అభిప్రాయాలను వెలి బుచ్చేందుకు వీలుగా క్లాసులు నిర్వహిస్తుంది. చిన్న చిన్న వర్క్ గ్రూపు లకు ఎంపిక చేసిన సబ్జెక్టులలో నిర్దేశిత ఎసైన్‌మెంట్‌లు ఇస్తారు. మొత్తం క్లాస్ విద్యార్థు లందరి ముందూ వాటిని సమ ర్పించాలి. వేర్వేరు పరిస్థితులలో సమస్యలకు పరిష్కారం ఆలోచిం చేందుకు లేదా పరిస్థితులకు చక్కబరచేందుకు ఈ పద్ధతి ఉపకరి స్తుంది. వివిధ డిసిప్లెయిన్‌లలో తరచుగా నిపుణుల చేత గెస్ట్ లెక్చర్లు ఇప్పిస్తారు. ప్రభుత్వ, వ్యాపార సంస్థలకు చెందిన ఉన్నత స్థాయి జ్‌మెంట్ ప్రొఫెషనల్స్‌తో సెమినార్లు నిర్వహిస్తారు. వీటి ద్వారా విద్యార్థులు సాధ్యమైనంత సమాచారాన్ని రాబట్టుకొని పూర్తిస్థాయి మేనేజ్‌మెంట్ నిపుణుడిగా రూపొందించగల అవకాశం ఉంది.

- కెరీర్ డెస్క్

# తనూ నా పద్యమూ



గత కొన్ని రోజులుగా
ఆమె అవిశ్రాంతమైన అలసటతో
కొట్టుమిట్టాడుతోంది
తన చుట్టూ వున్న ప్రపంచాన్నీ గుర్తుపట్టలేకపోతోంది
ఇంకా మిగిలిన
తన సుదీర్ఘ ప్రయాణ సమయాన్నీ
ఏకాంత సందర్భాల్నీ
అనుభూతుల భారాన్నీ లేదా సంతోషాన్నీ
శతాబ్దాలుగా పునరావృతమౌతోన్న చరిత్రనీ సైతం
ఆమె గుర్తుపట్టలేకపోతోంది
నా పద్యాన్ని ఆమెకి ఆలంబనగా పంపాలనుకుంటున్నాను
లెక్కపెట్టలేనన్ని మరణాల మధ్య
జీవించే క్షణాల్ని గురించీ- నా పద్యం ఆమెకి వివరిస్తుంది
పూర్తయ్యాక
నిద్రకుపక్రమించే నా పద్యం
గడిచిపోయిన దినాంతాన్ని తలుచుకుంటోనో
పూవులుగా వికసించబోయే మొగ్గల్ని స్పృశిస్తూనో
యుద్ధక్షేత్రం నడుమ రోదిస్తోన్న అశోకుణ్ని ఓదారుస్తూనో
క్షణం తర్వాతి భవిష్య జీవితాన్ని దర్శిస్తూనో
చలించే తన చేతివేళ్లతో నర్తిస్తూంటూంది
నా పద్యపు గమ్యమేమిటో దానికి తెలీకపోవచ్చు, గానీ
ప్రతి రాత్రీ
నిద్దర్లో
తనలో తాను మాట్లాడుకొనేదేమిటని
ఎంతగా అడిగినా
ఎప్పుడూ ఏమీ చెప్పదు

- ఒరియా: ప్రవాసినీ మహాకుడ్
ఇంగ్లీషు: విజయలక్ష్మి
తెలుగు: డా॥ యల్.కె.సుధాకర్

గవ్వల్ని పోగు చేస్తావు
అదొక వాగాడంబరం
ఉత్తుత్తిగానే గాలిని నెమరేసి
పుకార్లని నిజం చేస్తావు
అదొక ఆత్మానంద వినోదక్రీడ
ఖాళీ కళ్లజోడు ప్రేములోంచి
అస్తిత్వపు జెండాను
ఎక్కడికో విసిరేస్తావు
అదొక నిరసించిన ఆత్మ విశ్వాసం
అనంత దూరం లోంచి
ఏవో ఆయుధాలు వెంటాడుతున్నట్టు
పొడి అక్షరాల మాటున
బీరాలు పలుకుతావు
అదొక అప నమ్మకపు రాగాలాపన
ఎదుటి గుండెల్లో
మాటల శూలాలు దించి
చీకటిలో తచ్చాడతావు


# గుణ నిర్ణయం

అదొక వికారమైన శబ్దాల ఘోష
అకారణ ద్వేషాన్ని
నీ ఇంటి అద్దం ప్రతిఫలించక పోవచ్చు
అయినా నిన్ను అనువదించడం తేలికే
జీవన రంగస్థలం మీద
ఒక గుణ నిర్ణయం తర్వాత
హృదయభారం పెరిగిపోతుంది
లోలోపలి దుఃఖరావాలు
నిలువెల్లా తడుముతున్న వేళ
పరిమళించిన మానవత్వంతో
ఎప్పటికీ ఏకాకిగా మిగిలిపోతావు
నీ గతి నిర్జన అడవిలో
ఎడతెగని నిరీక్షణే అవుతుంది.

-దాట్ల దేవదానం రాజు



# రెండు పంచదార డబ్బాలు




ఆరోజు కలెక్టరు స్వాగత సభలో ప్రముఖులందరూ మాట్లాడిన తరువాత చివరగా కలెక్టరుగారిని మాట్లాడమన్నారు.

"పురప్రముఖులకు, సభకు నమస్కారం. ముఖ్యంగా ఈ సభ స్కూల్ ఆవరణలో జరగటం నాకు చాలా సంతోషంగా ఉంది. నేను కలెక్టరు కావటానికి కారణం రెండు పంచదార డబ్బాలు. మీరు శ్రద్ధగా వింటే చివర్లో ఆ సంగతి చెప్పి ప్రసంగం ముగిస్తాను" అన్నాడు.

'కలెక్టరు కావటానికి, పంచదార డబ్బాలకి సంబంధం ఏమై ఉంటుందా?' అని శ్రోతలలో ఉత్సుకత, ఆత్రుత ఎక్కువయి శ్రద్ధగా వినసాగారు.

పదినిముషాల్లో ఆ విషయం చెప్పారు కలెక్టరుగారు- "నేను నాలుగో తరగతి చదివే రోజుల్లో, ఒకరోజు నాకు ఒంట్లో బాగుండలేదు. మా అమ్మ, తాను పనిచేసే వారి ఇంటికి నన్ను ఎత్తుకుని తీసుకువెళ్లి, వంటింటి పక్కన కూర్చోపెట్టింది. "అయ్యో! పిల్లవాడికి బాగాలేకపోతే ఎందుకు వచ్చావు" అని ఆ ఇంటావిడ, మాఅమ్మను కోప్పడింది. "ఉండు పిల్లవాడికి పాలు ఇస్తాను" అని పాలుకాచింది.

"అయ్యో! పంచదార అయిపోయింది" అనుకొని పనిలో ఉన్న మా అమ్మను పిలిచింది. బజారుకు పంపి పంచదార తెప్పిస్తారు అని అనుకున్నా. కానీ "అటకమీద ఉన్న పెద్ద పంచదార డబ్బాను దించు" అని అమ్మకు చెప్పారు.

అప్పుడు నాకు ఆశ్చర్యంవేసింది. "పంచదారకి రెండు డబ్బాలా, మా ఇంట్లో ఒక్కటీ లేదే" అనుకున్నాను.

ఇంటికి వచ్చాక అమ్మను అడిగాను. "మనకి ఒకటీలేదు. వాళ్లకి పంచదార డబ్బాలు చక్కగా రెండు ఉన్నాయి "

"మనకీ వస్తాయి. నువ్వు బాగా చదివి పెద్ద ఉద్యోగంలో చేరితే" అంది అమ్మ.

"అవునమ్మా! ఎప్పటికైనా మనింట్లోనూ పంచదారకి రెండు డబ్బాలుంటాయి" అన్నాను నేను.

"అలాగే ముందు జ్వరం తగ్గించుకొని బాగా చదువు" అంది.


ఆరోజునుంచి ఎప్పుడు పుస్తకం తీసినా నాకు పంచదార డబ్బాలు కనిపించేవి. అప్పట్నుంచి అన్ని క్లాసుల్లో మా స్కూల్ ఫస్ట్, జిల్లా ఫస్ట్, ఐ.ఎ.ఎస్‌లో అయితే దేశానికే ఫస్ట్ వచ్చాను. మీకో నిజం చెప్పాలి, నా చదువుకు ఒక్క పైసా ఖర్చుపెట్టలేదు. అంతా స్కాలర్‌షిప్‌ల మీద, ధర్మాత్ముల చందాలమీద జరిగింది. వారికందరికీ ఈ సభాముఖంగా ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

అందుకే నేను విన్నవించేది ఒక్కటే. చదువుకు అన్నిటికన్నా ప్రేరణ ఉండాలి. దానికి పరిశ్రమ తోడు కావాలి. నింగే దానికి సరిహద్దు కావాలి. నా జీవితాన్ని మీరు ఆదర్శంగా తీసుకుంటే అదే నా అదృష్టంగా భావిస్తాను" అని కలెక్టరు ప్రసంగం ముగించాడు.

కరతాళధ్వనులతో సభ ముగిసింది.

-చామర్తి వెంకట రామకృష్ణ

## దారి చూపుతారా



బాలలూ! క్లౌన్ ఫిష్‌కు, షార్క్, క్రాబ్, స్టార్‌ఫిష్‌లను తప్పించుకొని సీ అనెమోన్‌ను చేరే దారి చూపుతారా

## తేడాలు గుర్తిస్తారా



పిల్లలూ! పై రెండు బొమ్మల మధ్య గల 5 తేడాలను గుర్తిస్తారా.



## వార్త ఆదివారం

## పదాల ఆట

**పిల్లలూ! దిగువ పదాలన్నీ "మానము"తో అంతమయ్యేవే. ఆధారాల సహాయంతో పదాలను పూరించండి.**

1.--మానము = వాత్సల్యము
2.--మానము =శంక, సందేహం
3.--మానము =పరాభవము
4.--మానము =పోలిక. దీనిలో అల్పాహారం ఉంది.
5.--మానము =సమానం కానిది.
6.--మానము =తూకానికి సంబంధించింది
7.--మానము =ప్రమాణానికి సంబంధించింది.
8.--మానము =సమయానికి సంబంధించినది
9.--మానము =ఆశ్చర్యము
10.-మానము =లోహవిహంగము

-టి.విజయచందర్

## జవాబులు

### తేడాలు గుర్తిస్తారా

1. కుక్కపిల్ల మోస్తున్న బ్యాగుకు రెండు క్లిప్పులున్నాయి.
2. ఆకాశంలో ఓ మబ్బు తునక ఎక్కువ.
3. తలుపుమీద పసుపు డిజైన్ లేదు.
4. కోతి తలపై టోపీలో తేడా.
5. బ్యాగ్‌లో అరటి పళ్ల లేవు.

### పదాల ఆట

1. అభిమానము 2. అనుమానము
3. అవమానము 4. ఉపమానము
5. అసమానము 6. తులామానము
7. కొలమానము 8. కాలమానము
9. విస్మయమానము
10. విమానము

## హలో ఫ్రెండ్...



చిన్నారుల ప్రశ్నలకు
వార్త సిఎండి, మేనేజింగ్ ఎడిటర్
### గిరీష్ అంకుల్ సమాధానాలు

వి.కార్తీక్, ఖమ్మం

**ప్రశ్న: డియర్ గిరీష్ అంకుల్‌కు నమస్కారాలు. నేను ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్నాను. నాకొక సందేహం. మైక్రో బయాలజీ అంటే ఏమిటి? ఆ సబ్జెక్టు చదివినందువల్ల ప్రయోజనమేమిటి? దయచేసి వివరించండి.**

జవాబు: కార్తీక్! మైక్రో బయాలజీ అంటే సూక్ష్మజీవుల అధ్యయనశాస్త్రం. అనేకానేక ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మజీవులు కారణమని నీకు తెలిసే ఉంటుంది. అయితే హాని కలిగించే సూక్ష్మజీవులే కాక, మేలు చేసే సూక్ష్మజీవులు కూడా ఉన్నాయి. ఉదాహరణకు మనం నిత్యం ఆహారంలో తీసుకునే పెరుగు తోడుకోవటానికి, అలాగే కార్బోహైడ్రేటును ఈస్టు సహాయంతో ఆల్కహాలుగా మార్చటానికి ఒకరకమైన బ్యాక్టీరియా కారణం. వివిధ రకాల రసాయనాల తయారీలోనూ సూక్ష్మజీవులే ప్రముఖపాత్ర వహిస్తాయి. కంటికి కనిపించని కోటానుకోట్ల సూక్ష్మజీవులు మనలను చుట్టుముట్టి ఉన్నాయి. ఔషధరంగం, పారిశ్రామిక రంగం, వ్యవసాయరంగం మొదలైన ఎన్నో రంగాలలో మైక్రోబయాలజిస్టులు వివిధరకాల విధులను నిర్వహిస్తున్నారు. మెరైన్ బయాలజిస్టులు సముద్రాలు, నదులలోని హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రిస్తే, వ్యవసాయరంగంలోని మైక్రోబయాలజిస్టులు మట్టిలోని సూక్ష్మజీవులను, పంటలపై వాటి ప్రభావాన్ని అధ్యయనం చేస్తారు. వైరాలజిస్టులు, వైరస్‌లపై అధ్యయనం చేస్తే, ఇమ్యునాలజిస్టులు, వ్యాధి నిరోధక ఏజెంట్ల అధ్యయనాన్ని చేపడతారు. ప్రధానంగా పరిశోధన-అభివృద్ధి రంగంలో మైక్రోబయాలజిస్టులకు అధికంగా అవకాశాలుంటాయి.

బి.ప్రియాంక, విజయవాడ

**ప్రశ్న: డియర్ గిరీష్ సంఘీ అంకుల్‌గారికి నమస్కారాలు. నేను ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్నాను. ఢిల్లీలో జంతర్‌మంతర్ ఉన్నదని విన్నాను. అసలు జంతర్‌మంతర్ అంటే ఏమిటి? దయచేసి చెప్పండి.**


జవాబు: ప్రియాంకా! జంతర్‌మంతర్ అనేది ఒక వేధశాల (అబ్జర్వేటరీ). దీన్నే నక్షత్రావలోకనశాల అని కూడా అనవచ్చు. జైపూర్ పాలకుడైన రెండవ జైసింగ్ మన దేశంలో అయిదు చోట్ల- ఢిల్లీ, జైపూర్, వారణాసి, ఉజ్జయిని, మధురలలో జంతర్‌మంతర్‌లు నిర్మింపజేశాడు. జైపూర్‌లోని జంతర్‌మంతర్ ప్రపంచంలోనే రాతితో నిర్మితమైన అతిపెద్ద అబ్జర్వేటరీగా పేరొందింది. 1727-34 మధ్య కాలంలో ఇది నిర్మితమైంది. దీనికి ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తింపు లభించింది. భారత్‌లో ఇటువంటి గుర్తింపు పొందిన కట్టడాలలో ఇది 28వది. ఖగోళ పరిశీలనకు సంబంధించిన అనేక పరికరాలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడి సన్ దయల్ స్థానిక సమయాన్ని కచ్చితంగా చూపుతూ సందర్శకులను ఆకట్టుకుంటోంది.



# అభివృద్ధి పేరిట కొనసాగే విధ్వంసం

**భా**రీ ప్రాజెక్టులు, ముంపు, ప్రత్యేక ఆర్థికమండళ్ళ వల్ల నిర్వాసితులైన ప్రజల ఆర్తిని, ఆవేదనను తెలియజేసే కథలివి. అభివృద్ధి పేరిట ప్రజల నోళ్ళు గొట్టి, వాళ్ళ భూములను లాక్కొని వాళ్ళను నిరాశ్రయులను చేసి, వారి భవిష్యత్తును అంధకారంలో ముంచివేసిన ప్రభుత్వ విధానాలను ఈ కథలు ప్రశ్నిస్తాయి. ఇందులోని "ముంపు, నెగడు" కథలు జలయజ్ఞానికి సమిధలయ్యే ప్రజల గురించి రాసినవి. "ముంపు" పులిచింతల ప్రాజెక్టు వల్ల నిర్వాసితులయ్యే జనం కథ కాగా, "నెగడు" పోలవరం ప్రాజెక్టు వల్ల చెల్లాచెదురయ్యే ఆదివాసీ బ్రతుకులకు సంబంధించిన కథ. "ముంపు కథలో పులిచింతల ప్రాజెక్టు వల్ల ముంపుకు గురయ్యే ప్రాంతాల ప్రజల అభిప్రాయాలు, తదితర సమాచారాన్ని సేకరించడానికి ఒక పత్రికా విలేకరి పల్నాడు గ్రామ ప్రాంతాలకు వెళుతుంది. ఆ ప్రజలకు తమ భూమి పట్ల వున్న సెంటిమెంట్, బయటకు పోయి ఎలా బ్రతకాలన్న భయం వారిని పీడిస్తుంది. నష్టపరిహారం పేరిట జరిగే కుట్రలు కూడా వారికి తెలుసు. పులిచింతల నీళ్ళు కృష్ణా డెల్టాకేనని అందరికి తెలుసు. తాగడానికి నీళ్ళు కరువైన జిల్లాలు ఎన్నో వుండగా, మళ్ళీ మళ్ళీ వున్నవాళ్ళకే సౌకర్యాలు కలిగించడంలోని వారి ఆంతర్యాన్ని ప్రశ్నిస్తారు. అప్పుడు విలేకరి నర్మదా సాగర్ ఆందోళన గురించి "ముప్పై వేలమంది దేశం నలుమూలల నుండి వెళ్ళి మానవహారం కట్టారు. గ్రామ గ్రామానా ధర్నాలు చేశారు. మీటింగులు పెట్టారు. కోర్టులకెళ్ళారు. వాళ్ళ పోరాటం, ఆవేదనా దేశమంతా విన్నది. వారి గాథలకు పులకించిపోయింది. ఏం లాభం? ప్రాజెక్టు కట్టనే కట్టారు. ఊళ్ళు కూలనే కూలాయి" అని చెబుతుంది. ఈ ఆందోళనల వల్ల ఏం లాభం లేదని చెప్పిన రచయిత్రి, ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నిలబడతాం అనే శీను మాటలతో ముగించడం ఆశ్చర్యం. "నెగడు" కథ ఖమ్మంలోని చింతూరు సమీపపు ఒక కోయగూడెంలోని పెళ్ళి సంబరాల వేడుకల నేపథ్యంలో సాగుతుంది. కోయల జీవన సంస్కృతి వైభవాన్ని, దానిని ముంచివేసే సంస్కృతి ప్రభావాలను, జాతి జీవితాన్నే చిందరవందర చేసే అభివృద్ధి నమూనాలను కలగలిపి చిత్రీకరించడం ఈ కథలో కనిపిస్తుంది. అతివేగంగా సాగుతున్న గిరిజనుల పరాయీకరణను ఈ కథలో అద్భుతంగా తెలియజేశారు.

ఒకవైపు భూమిని అమ్మడానికి ఒప్పుకోని రైతులు, వ్యవసాయం వల్ల లాభం లేదు. వచ్చే మంచి రేటుకు అమ్ముకుని వ్యాపారం చేసుకుంటామన్న కొడుకులు, డబ్బులు చేతికి రాగానే ఆ పల్లెల్లో పెరిగిపోయిన వస్తు వినిమయ సంస్కృతిని పెద్దవాళ్ళు భరించలేకపోతారు. భూమి లేని రైతుకు ఇంట్లో కూడా గౌరవం లేదని తెలుసుకున్న నాగన్న ఎక్కడైనా కౌలుకు తీసుకునైనా వ్యవసాయం చేద్దామని నిర్ణయించుకోవడం "ఆగి... సాగిన అడుగులు" కథలో కనిపిస్తుంది. సముద్ర తీరప్రాంతంలోని ఉప్పుకయ్యలను తుడిచిపెట్టేసి కృష్ణపట్నం ఓడరేవు అభివృద్ధి చెందుతుంది. మరోవైపు ఓబులాపురం గనుల నుండి ఇనుప ఖనిజం రవాణా అవుతుంటుంది. గనుల కారణంగా పర్యావరణం దెబ్బతిని స్థానిక ప్రజలు జబ్బులపాలు కావడం, ఇనుము రవాణా చేసే లారీల క్రిందపడి చావడం మామూలైపోతుంది. బ్రిటీష్ కాలం నాటి వలస ఆర్థిక విధానమే మళ్ళీ మొదలయిందని చెప్పే కథ "క్వీన్ విక్టోరియా". నెల్లూరు దగ్గర పెదమాంబట్టులో బహుళజాతి కంపెనీ ఏర్పరచిన తోళ్ళ పరిశ్రమలో- అపాచీ కోసం భూములు కోల్పోయినవాళ్ళ కుటుంబాలలో ఒకరికి ఉద్యోగాలు కల్పించిన నేపథ్యంలో, ఆ ఉద్యోగాలు పొందిన ఆడపిల్లల జీవన సంస్కృతిలో వచ్చిన మార్పులను వ్యాఖ్యానించే కథ "పుట్టకురుపు" ఇందులో సన్నకారు రైతుల, కూలీల కుటుంబాల ఆడపిల్లలకు 'అపాచీ'లో వచ్చిన ఉద్యోగావకాశాలు వాళ్ళలో స్వాతిశయాన్ని, ధీమాను పెంచుతాయి. వస్తు సంస్కృతికి లోనుకావడం, విలాసాలకు, ప్రలోభాలకు గురి కావడంతో వారికి వారి తల్లిదండ్రుల మధ్య ఒక ఎడం ఏర్పడుతుంది. ఆకర్షణ జీవితానికి మురిసి లైంగిక దోపిడికి గురి కావడం, అబార్షన్లు, రహస్యంగా పిల్లలను కనిపారేయడం, జీవితంలో ఓడిపోయామన్న నిస్పృహతో ఆత్మహత్యలు చేసుకోవడం- ఈ పరిణామాలకు ప్రత్యక్ష సాక్షి అయిన ఒక మహిళా వైద్యురాలి ఆవేదన, ఆలోచన, విశ్లేషణలతో ఈ కథ కొనసాగుతుంది. స్త్రీల అస్తిత్వ ఆరాటాన్ని, స్త్రీల నాయకత్వ శక్తిని ప్రభుత్వ పథకాలు ప్రధాన స్రవంతి అవినీతి వ్యవస్థలోకి మళ్ళించి పార్లమెంటరీ ప్రజా స్వామ్య రాజకీయాలు ఓటుబ్యాంకుగా వినియోగించుకోవడానికి, సమాంతర ప్రజాస్వామ్యాలను నీరు గార్చడానికి ఉపయోగపడుతున్న తీరును ఒక స్త్రీ అనుభవ కోణంలోంచి చెప్పిన కథ "పడగ". అభివృద్ధి పేరిట కొనసాగుతున్న రాజకీయ కుట్రలకు సామాన్యుడు ఎలా సమిధగా మారుతున్నాడో ఈ కథలు తెలియచేస్తాయి. వ్యవస్థీకృతమవుతున్న అవినీతి, ఏకపక్ష ధోరణులు, నియంతృత్వ పద్ధతులతో వ్యాపారస్తులు, అధికారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై దేశాన్ని ఎలా దోచుకుంటున్నారో కూడా ఈ కథలు తెలియజేస్తాయి. కథా గమనంలో రచయిత్రి నేరుగా ప్రవేశించి వ్యాఖ్యానించడం స్పష్టంగా కనిపిస్తున్నా, పఠనానికి దానివల్ల వచ్చిన ఇబ్బందేమీ లేదు. ఇది జానపద కథా కథన శైలిని జ్ఞాపకం తెస్తుంది. మనం ఎలాంటి అభద్రతా భావంతో జీవిస్తున్నామో ఈ కథలు మనకు గుర్తు చేసి మనల్ని అలజడికి లోను చేస్తాయి.




నెగడు
నెల్లూరి రుక్మిణి కథలు
పేజీలు: 199
వెల: రూ.90/-
ప్రతులకు: ప్రముఖ పుస్తక కేంద్రాలు)

**- అశోక్‌కుమార్**

## వివాహ బంధం

**పె**ళ్ళిళ్ళు దైవ నిర్ణయాలన్న భావన మన సమాజంలో వుంది. అలాంటి ఈ సమాజంలో పాశ్చాత్య చదువులు, పాశ్చాత్య సంస్కృతి వల్ల వివా హ వ్యవస్థ చిన్నాభిన్నమై, విడాకులు తీసుకునేవారి సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తున్నది. అందుకని పెళ్ళి ప్రాశస్త్యాన్ని, భార్యాభర్తల అనుబంధాన్ని తెలియజేస్తూ కుటుంబ విచ్ఛిన్నానికి దారితీసే పరిస్థితులను విశ్లేషిస్తూ, జంటలను కలుపుతూ, వివాహ బంధాన్ని పటిష్టపరచడానికి ఈ 'పెళ్ళి పుస్తకం' రాశారు. సీనియర్ న్యాయవాదిగా లయన్ వెంకటేశ్వరరావు ఆదుర్తిగారి అనుభవాల సారం నుండి వెలువడిన పుస్తకమిది. భార్యాభర్తల్లో తొలి దశలోని అభిమానించే, ఆరాధించే గుణమే భవిష్యత్తులో మంచి భార్యాభర్తలుగా ప్రణయ భావనతో జీవితంలో ముందుకు పోవడానికి దోహదపడుతుందంటారు. దాంపత్యాన్ని నమ్మకంగా కాపాడు కోవడానికి ఇరువురి సహకారం, ప్రణాళిక, సహనం, తీపి జ్ఞాపకాలు, క్షమ, రాజీ అవసరమంటారు. ఆవేశం, అధర్మ ప్రవర్తన, దురలవాట్లు, అనుమానం, పగటికలలు, అత్యాశ, పరుష పదజాలం, అహంలాంటివి ఎలా చేటు చేస్తాయో చక్కగా వివరించారు. కొత్తదంపతుల సుఖ సంసారానికి, దంపతుల మధ్య తలెత్తే మనస్పర్థలను సరిదిద్దుకునేందుకు ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుంది.

(పెళ్ళి పుస్తకం - లయన్ వెంకటేశ్వరరావు ఆదుర్తి, పేజీలు: 168, వెల: రూ.108/-, ప్రతులకు: కిన్నెర పబ్లికేషన్స్, హైదరాబాద్)


**- రోహిత్**

# ఆలోచనలను పెంపొందించే నవల

వార్త పాఠకులకు మార్క్ గిమెనెజ్ రాసిన 'ది కలర్ ఆఫ్ లా' పుస్తకం పరిచయం ఉన్నదే. ఆ నవలలో కథానాయకుడైన అట్టికస్ స్కాట్‌ఫెన్నీ, శిక్ష ఖాయమనుకున్న ముద్దాయిని, తన వాదనా పటిమతో కాపాడుతాడు. ఆ నవలలోని ముఖ్య పాత్రలతోనే మార్క్ గిమెనెజ్ రాసిన రెండో నవల 'అక్యూజ్డ్' చదువరుల ముందుకొచ్చింది.

ఈ నవల, స్కాట్‌ఫెన్నీకి తన ముందున్న మూడు మార్గాలలో దేన్ని ఎన్నుకోవాలో అన్న ఆలోచనతో మొదలవుతుంది. స్కాట్‌ఫెన్నీ జడ్జి సామ్యూల్ బఫర్డ్ కోర్టులో మద్యం షాపులు మూసివెయ్యాలన్న బీద డల్లాస్ నగర పౌరుల తరఫున వాదించి ఓడిపోతాడు. ప్రతివాదుల తరఫున వాదించిన డాన్‌ఫోర్డ్, ఫోర్డ్ అండ్ స్టీవెన్స్‌లో సంస్థ భాగస్వామి. స్కాట్‌ఫెన్నీకి ఉద్యోగమిచ్చిన లాయరు. తిరిగి తన సంస్థలోకి రమ్మని, సాలీనా మిలియన్ డాలర్ల జీతంతో, సంస్థలో భాగస్వామిగా సంస్థ పేరు ఫోర్డ్ అండ్ ఫెన్నీగా కూడా మార్చడానికి సంసిద్ధత వ్యక్తపరుస్తాడు.

రెండో అవకాశం జడ్జి సామ్యూల్ బఫర్డ్ ద్వారా వస్తుంది. "నేను ఎక్కువ కాలం బతకనని డాక్టర్లు చెప్పారు. నా తదనంతరం ఏర్పడే ఖాళీలో న్యాయమూర్తిగా నీ పేరు సూచిద్దామను కుంటున్నాను. ఫోర్డ్ అండ్ స్టీవెన్స్ సంస్థలో సాలీనా ఏడున్నర లక్షల ఆదాయం ఉండదు. ఏడాదికి లక్షా అరవై వేల డాలర్ల జీతం, జీవిత కాలం పెన్షన్, వైద్య, జీవిత బీమా సౌకర్యాలు ఉంటాయి. నిష్పక్షపాతంగా పని చేస్తే సంఘానికి మేలు చేసినవాడవవుతావు. ఆలోచించుకో" అంటాడు జడ్జి.




మూడోది: ప్రస్తుతం ఫెన్నీ తన క్లాస్‌మేట్ బానీహెర్రిన్‌తో కలిసి స్థాపించిన ఫెన్నీ అండ్ హెర్రిన్ సంస్థలో, బీదవారి తరఫున న్యాయ పోరాటాలు చేస్తూ, స్వల్ప సంపాదనతో బతికేయడం.

జడ్జిగారికి తన అంగీకారం తెలియచేసిన వెంటనే కథ మలుపు తిరుగుతుంది. మాజీ భార్య రెబెకా 'నేను నా బాయ్‌ఫ్రెండ్‌ని హత్య చేశానన్న అభియోగం ఎదుర్కొంటున్నాను. నువ్వే కాపాడాలి' అని ఫోను చేస్తుంది. విడాకులు పొందినా భార్య మీద వ్యామోహం తొలగిపోని స్కాట్ కేసు వాదించడానికి సిద్ధపడతాడు. తననీ, ఏడేళ్ల కన్నకూతురినీ వదిలేసి గోల్ఫ్ ప్రొఫెషనల్ టోర్నమెంట్లు ఆడే ట్రేతో సహజీవనం కొనసాగించినా రెబెకాకి సాయం చేయడానికి సిద్ధపడడం కథానాయకుడి పాత్ర ఔన్నత్యం పెంచడానికి అని పాఠకులకు అనిపిస్తుంది.

ప్రాసిక్యూషన్ వాదన, సాక్ష్యాధారాలు ముద్దాయికి వ్యతిరేకంగా ఉండడం వల్ల కేసు వాదించడానికి స్కాట్ చాలా పరిశోధన చేయవలసి వస్తుంది. గోల్ఫ్ టోర్నమెంటులో కూడా మ్యాచ్ ఫిక్సింగ్ ఉంటుందనీ, ఆటగాళ్ళ ఒత్తిడిని తట్టుకోలేక మాదకద్రవ్యాలకి బానిసలవుతారనీ, డ్రగ్ మాఫియా శక్తి ముందు నిలవడం దాదాపు అసాధ్యమనీ ఈ నవల స్పష్టం చేస్తుంది. బీదా, గొప్పా తారతమ్యాలు, అమెరికన్ సమాజం మీద డబ్బు ప్రభావం, జాత్యహంకారం, తెల్లవారికి జరిగిన న్యాయం నల్లవారికి, మైనారిటీలకి జరగకపోడం, వగైరాల ప్రస్తావన కూడా వస్తుంది.

హత్యాయుధం మీద ముద్దాయి వేలిముద్రలు మాత్రమే ఉండడం, హత్య చేయడానికి బలమైన మోటివ్ రెబెక్కాకే ఉండడం వల్ల ఆఖరువరకూ శిక్ష ఖాయమనే అనిపిస్తుంది. న్యాయం జరగాలన్న కోరిక ఉన్న డిస్ట్రిక్ట్ అటార్నీ, జడ్జిగారికి టి.వి. చానెళ్ల మీద మోజు, రాజకీయ పలుకుబడి మీద ఉద్యోగం సంపాదించిన అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ అటార్నీ వీరంగాలు పాఠకుల ఆసక్తిని పెంపొందింపచేస్తాయి. కత్తి మీద వేలుముద్రలున్నా, అవి హత్య చేయడం వల్లనే కానక్కర్లేదని రుజువు చేయడం ద్వారా రెబెక్కాకు శిక్ష పడకుండా రక్షించే ప్రయత్నం చేస్తాడు స్కాట్.

నిర్దోషిత్వం అంటే అపరాధ భావన లేకపోడం అని బ్లాక్ లా డిక్షనరీలో ఉంది అని ఈ నవల ముందుమాట ముందు పేజీలో ఉంది. పది మంది అపరాధులు తప్పించుకున్నా ఒక నిర్దోషి శిక్షింపబడకూడదన్న సిద్ధాంతం కూడా ఉంది. నిజ జీవితంలో అపరాధులు తప్పించుకోడం కనబడుతూనే ఉన్నా నవలలో అపరాధి తప్పించుకున్న భావనని భరతవాక్యం చదివిన పాఠకులు జీర్ణించుకోలేరేమో!

*(అక్యూజ్‌డ్ - మార్క్ గిమెనెజ్, పేజీలు: 562, వెల: రూ.295/-, ప్రతులకు: హాచెట్)*

**- పాలంకి సత్యనారాయణ**

## అందాయి

*** పడమటి కొండలు**
**రచన:** డా॥ ఎస్.శంకరయ్య
**పేజీలు:** 286, **వెల:** రూ. 135/-
**ప్రతులకు:** విశాలాంధ్ర పుస్తక కేంద్రాలు

***

*** శుభదర్శిని**
**రచన:** పెమ్మరాజు విశాలాక్షి
**పేజీలు:** 135, **వెల:** 60/-
ప్రతులకు: పెమ్మరాజు సూరయ నరేంద్ర
ఫ్లాట్ 101, ప్లాట్ నెం. 53
ఫేజ్ 3, కళ్యాణ్‌నగర్
హైదరాబాద్- 500 018

***

*** సుజాత**
**దుర్యోధనుని వర్తమానం**
**భకాసుర వధ**
**రచన:** దుడుక నర్సయ్య
**వెల:** రూ. 5/- (ఒక్కొక్కటి)
**ప్రతులకు:** డి.నర్సయ్య, రిటైర్డ్ లెక్చరర్
ప్లాట్ నెం. 45, సెయింట్ ఫార్మసీ
కాలేజీ ఎదురుగా, మడికొండ
వరంగల్ జిల్లా

***

*** పికాసో**
రచన: పి.మోహన్
**పేజీలు:** 139, వెల: రూ.60/-
ప్రతులకు: ప్రముఖ పుస్తక కేంద్రాలు

***

*** ప్రజారోగ్యం**
**రచన:** డా॥ వై.రాధాకృష్ణమూర్తి
**పేజీలు:** 88, **వెల:** రూ. 40/-
**ప్రతులకు:** ప్రజాశక్తి బుక్‌హౌస్
1-1-187/1/2, చిక్కడపల్లి,
హైదరాబాద్- 20

***

*** ఎ.ఆర్.రహమాన్**
**రచన:** కామనీ మత్తయ్
**పేజీలు:** 182, వెల: రూ. 125/-
ప్రతులకు: అశోక బుక్‌సెంటర్
13-1-1సి, ఆంథోని చర్చ్ కాంపౌండ్
జగదంబ జంక్షన్, విశాఖపట్నం- 530 002

***

*** బ్రహ్మనాయుడు**
**రచన:** ఐతా చంద్రయ్య
**పేజీలు:** 44, **వెల:** రూ. 10/-
**ప్రతులకు:** సాహిత్యనికేతన్, 3-4-852
కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్-27

సృష్టి

# యీ వొక్క పువ్వు చాలు

వెయ్యి పూలు వికసించడం, వెయ్యి గొంతులు గర్జించడం గొప్ప విషయాలేమీ కాదు. మరీ పట్టించుకోవలసిన విషయాలూ కాదు. వొక్క గొంతైనా బలంగా పలుకుతోందా, వొక్క స్వరమైనా సంగీతంగా పరిమళిస్తోందా అనేది ముఖ్యం.
రాజకీయ నాయకులు వోట్ల శాతం మీద ఆధారపడ్డట్లు సంఖ్యాబలం మీద సాహిత్యకారులు ఆధారపడడం విషాదకరం.
"ఒంటరిగా పోరలేక
గుంపులలో కలుస్తారు"
- ఆలూరి బైరాగి




నా కులం నుంచి యింతమంది పుట్టుకొచ్చారు అనే ప్రదర్శన వల్ల వొనగూడేదేమీ లేదు. అస్తిత్వ ఉద్యమాల నుంచి ప్రతిస్పందనలే కాని స్పందనలు లేవు. యెక్కువగా అగ్రవర్ణాలకో మరొకరికో ప్రతిస్పందనగా బలప్రదర్శనగా మాత్రమే యీ అస్తిత్వవాద రచయితలు ఆవిర్భవించారు. యిదంతా వైరభక్తి తప్ప మరేమీ కాదు. అంటే తామెవరితో పోరాడుతున్నామనుకొంటున్నారో వారెక్కిన అందలాల్నే తామూ అధిష్ఠించాలి. వారి విలువలే తమకీ కావాలి. అలా అనుకరిస్తూనే అనుసరిస్తూనే వారిని నిందించాలి. యిదీ మన అస్తిత్వవాదుల వైఖరి.

అందుకే అహమహమికతో ఆవేశకావేషాల్ని వాంతి చేసుకొన్నవారే తప్ప, తమ అంతర్గతమైన సంఘర్షణనీ ఆత్మనీ వెలికి తెచ్చినవారు తక్కువ.

యీ వాతావరణం గుంపు కట్టడంలోని చెడుని బహిర్గతం చేస్తోంది. మనిషి సంఘజీవి కాదు. ఏకాంత జీవి. మనిషి అనేవాడెవరూ లేడు అనంతంగా బహుళంగా మానవులు సూక్ష్మాతి సూక్ష్మంగా ప్రత్యేకతలతో మిణుకు మిణుకుమంటున్నారు. యీ మిణుగురులలో అనంత నక్షత్రాల వెలుగు దాగివుంది. అణువులో విరాట్‌రూపం దాగి వుంది. వ్యక్తిలో విశ్వం వుంది. మనిషిలో సమాజం మొత్తం వుంది. కాని మిణుగురుతనాన్ని అణుత్వాన్ని బహుళత్వాన్ని రద్దు చేయడం అసాధ్యం. అట్టి ప్రయత్నం దుర్మార్గం ఫాసిజం. ఆధునికత బలవంతంగా గుంపులోకి నెట్టి బహుళత్వపు ఏకాంతాన్ని భగ్నపరుస్తోంది. అలా చేస్తూనే వ్యక్తి వికాసం గురించి దొంగమాటలు మాట్లాడ్తోంది.

యీ చెదిరిపోయిన మసకబారిపోయిన ఏకాంతం కోసం మనిషి చేసే అన్వేషణే సుదీర్ఘయానమే నిజమైన అస్తిత్వవాద రచన. రహమతుల్లా కథ- 'ప్యార్ మీర్జా మహేశ్వరీకా' యిందుకు చక్కని వుదాహరణ.

అస్తిత్వవాద రచయితల్లో ముస్లిం రచయితలు వేరు. భాషతో సహా అన్నిట్లోనూ తమదైన ప్రత్యేక ముద్ర ముస్లింల విషయంలో ప్రత్యక్షమౌతుంది. అదే సమయంలో సూఫీతత్వంతో ఉమ్మడి సంస్కృతిని నిర్మించింది వారే. ఇంగ్లీషువారి ద్విజాతి సిద్ధాంతం పుణ్యమా అని పరాయివారుగా వెలివేయబడిందీ వారే.

ఆశ్చర్యంగా ముస్లింలు అప్పర్ కాస్ట్‌గానే గుర్తించబడ్తున్నారు. ముఖ్యంగా ముస్లింల వెలివేత ఆధునిక హిందూ జాతీయవాదం నుంచి పుట్టింది. అందుకే అది మరీ బహిరంగంగా కనబడదు. ముస్లిం వెలివేతకి ఆధునికత హేతుబద్ధతని చేకూరుస్తుంది. అందుకే కొందరు ఫెమినిస్టులు కూడా ఉర్దూతో తెలుగుభాషని ముస్లింలు సంకరం చేసేస్తున్నారని గగ్గోలు పెట్టారు. ఇంగ్లీషు వల్ల మాత్రం తెలుగు వర్ధిల్లుతుందంటారు. (ఫెమినిస్టులు కూడా క్రైస్తవ వలస సంస్కారం నుంచి ఆవిర్భవించిన వారే కదా)

కాని యిట్టి ఆధునిక తర్కాన్ని ఆవేశంతో కాక హృదయంతో యెదుర్కొంటాడు రహమతుల్లా. (హృదయం యీశ్వర నిలయం, శాంతిమయం)

ప్యార్ మీర్జా మహేశ్వరీకా వొక ప్రేమ కథ. స్త్రీ పురుషుల మధ్య ఆకర్షణకి అంత ప్రాధాన్యత యెందుకు వచ్చిందో నిజంగా అర్థం చేసుకోడం కష్టం.

సంయోగం, సంగమం అనే పదాలకి చాలా విస్తృతమైన అర్థమే వుంది. నేనొకసారి అంతర్వేది వెళ్ళాను. అక్కడ గోదావరీ నదీ సముద్రమూ సంగమిస్తాయి. వొకవైపు యెగసిపడే అలలూ, మరోవైపు నిమ్మదిగా ప్రవహించే నదీ. అదొక అద్భుతం. అది ప్రకృతిలోని శృంగారం.

మనిషి ప్రకృతికి చాలా దూరమయ్యాడు. రుతువులకీ మనిషిలోని శృంగార స్పందనలకీ గల సంబంధం తెగిపోయింది. అందువల్ల శృంగారం అనేది వట్టి యావగా తెచ్చిపెట్టుకున్న సుఖాభిలాషగా మారిపోయింది. అదొక వ్యసనంగా పరిణమించింది.

మనిషి శృంగారవాంఛ నుంచి అంతర్ముఖం కావడం అవసరమనిపిస్తుంది. లేకపోతే అసహజ వాంఛలతో యెదురీదవలసి వస్తుంది. అది చివరికి తీవ్ర దుఃఖానికే దారితీస్తుంది.

అందువల్లనే ప్రేమకథల్లో సాఫల్యం కన్న వైఫల్యంలోనే గాఢత్వం కనిపిస్తుంది. దేవదాసు కథలోని ఆకర్షణ అదే. రహమతుల్లా రాసిన ప్యార్ మీర్జా మహేశ్వరీకా కథలోని అయస్కాంతం కూడా అదే.

అస్తిత్వ ఉద్యమాలు ఆత్మ కథాత్మక రచనల్ని ముందుకు తెచ్చాయి. వైవిధ్యభరితమైన జీవిత చిత్రణ యీ రచనల్లో కనిపిస్తుంది.

యీ జీవిత చిత్రణ దానికదే గొప్ప విషయంగా ప్రాచుర్యంలోకి వచ్చింది. జీవితం అంటే అనుభవాల సంపుటి.

అనుభవాల్ని కుప్పబోయడం వల్ల వొనగూరేదేమీ లేదు. స్వీయ అనుభవాల్ని చమత్కారభరితంగానో, కరుణరసపూరితంగానో, హాస్యరసభరితంగానో వెలిబుచ్చడం వల్ల పాఠకుల మెప్పుని పొందవచ్చు. కొందరు పెద్దల అభినందనల్నీ ఆశీస్సులనీ ఖాతాలో జమ చేసుకోవచ్చు. కాని యిట్టి జీవిత చిత్రణల్లో చాలా సామాన్యంగా తాత్విక గాఢత్వం శూన్యం.

మానవునికీ అతని అనుభవాలకీ మితిమీరిన ప్రాధాన్యం యివ్వడం వల్ల చరాచర ప్రకృతి నుంచి మనిషి వేరైపోయాడు. దిక్కుమాలిన మానవతావాదం విస్తరించింది. పక్షులూ చెట్లూ కొండలూ సాహిత్యం నుంచి మాయమయ్యాయి. పురాణాల్లోని పంచతంత్రంలోని గాఢత్వం, విస్మృతీ, వూహాశక్తీ మటుమాయమయ్యాయి. మనుష్యుడే నా సంగీతం, మానవుడే నా సందేశం అనే మహాకవి వాక్యాల్ని బహిష్కరించాలి.

అసలు మానవ అనుభవాల్ని ఆకాశానికి యెత్తడమే పెద్ద తప్పు. అనుభవాల నుంచి నేర్చుకోదగిన పాఠమంటూ యేమీ లేదు. మన అనుభవాలు మనకి యెందుకూ అక్కరకు రావు. యితరుల అనుభవాల నుంచి నేర్చుకోదగ్గదంటూ అసలే లేదు. అనుభవాల నుంచి మనిషి నేర్చుకొంటాడనేది ఆధునిక మూఢ విశ్వాసం మాత్రమే. (ఈ భావాల్ని యూజీ నుంచి దొంగిలించాను)

ప్రతీ అనుభవం తనదైన ప్రత్యేకతని కలిగి వుంటుంది. అందువల్ల మరో అనుభవాన్ని యెదుర్కొనే సందర్భంలో అది యెందుకూ పనికిరాదు. పైగా ఆటంకంగా నిలుస్తుంది.

అందువల్ల అనుభవాల నుంచి గాక అంతర్దృష్టి నుంచి సృజన ఆవిర్భవిస్తుంది. అంటే అనుభవం నుంచి గాక తపస్సు నుంచి రచన పుడ్తుంది. కళ్లు తెరుచుకొని చూసిన దృశ్యాల నుంచిగాక నిమీలిత నేత్రుడి హృదయ స్పందన నుంచి సారభంలా ఆవిర్భవిస్తుంది కావ్యం, కథ మరేదైనా. అందుకే రుషి మాత్రమే కావ్యం రాయగలడన్నారు ఆర్యులు. వాస్తవికతకి కవాటాలు మూసుకొన్నచోట మంచి రచన పుడ్తుందనే సత్యం తెలిసిన విజ్ఞులు అరుదు. అనుభవాలలో జీవిత చిత్రణలో వాస్తవికతలో కొట్టుకుపోయే రచయితలే యెక్కువ. వీటిని అధిగమించినవాడే ఉత్తమ రచయిత.

దృశ్యాల్ని యవనిక వెనక్కి నెట్టి, బయట జరిగేదాన్నిగాక తన హృదయంలో జరిగే అంతర్నాటకాన్ని కళ్లకు కట్టేవాడే ధన్యుడైన కవి, రచయిత.

యిట్టివారు కూడా రెండు మార్గాల్ని అనుసరిస్తూ వచ్చారు. వొకరిది దేశీ పద్ధతి, మరొకరిది మార్గ పద్ధతి.

దేశీ మార్గంలో సహజత్వం, సరళత్వం, స్పాంటేనిటీ యెక్కువ. మార్గ శైలిలో పరిశోధన, విస్మృతి, శాస్త్రీయత, అధ్యయనం యెక్కువ. రెండు మార్గాలూ పరస్పర ప్రోద్బలకాలే కాని విరుద్ధమైనవి కావు.

రహమతుల్లాది దేశీ పద్ధతి. అందువల్లనే యితని శైలి సుసంస్కృతంగా పరిపక్వంగా కనబడదు. తాను యెక్కువగా పుస్తకాలు చదవలేదని రహమతుల్లా చెప్తుంటాడు. అదీ వొకందుకు మంచిదైందనిపిస్తుంది. యెవరివో చమత్కారాల్నో కథన శైలుల్నో అనుకరించే అరువు తెచ్చుకొనే ప్రమాదం తప్పింది.

తక్కువగా చదివినా పర్వాలేదు. సహజ శక్తితో యెంతో కొంత రాయవచ్చు. లేకపోతే చదివినది మరిచిపోగల విస్మరణ శక్తియైనా వుండాలి. లేకపోతే జ్ఞానం పేరుకుపోయి గడ్డకట్టుకుపోయి జ్ఞానేంద్రియాల్ని మొద్దుబారుస్తుంది. అది లోపలి వెలుగుకి గోడలా అడ్డు పడ్తుంది.

నైపుణ్యంతో నిండిన ద్వితీయ స్థాయి రచన కన్నా నైపుణ్యం తక్కువైనా సహజంగా దూసుకువచ్చే ప్రథమ స్థాయి రచన ప్రేమాస్పదమైనది. దానికి యెవరూ కిరీటాలు పెట్టకపోవచ్చు. అనుభవించి పలవరిస్తారు. అదే ఆ రచన ధన్యత.

ముస్లిం రచయితల్లో ప్రథమ స్థాయికి చెందినవాడు రహమతుల్లా. అతడు యెవరికీ నీడ కాదు. రహమతుల్లాకి యెవరితోనూ వైరమూ లేదు. వైరభక్తీ లేదు.

భారతీయ వుదాసీనతా భావం యీయన కథల్లో కనబడ్తుంది. యీ వుదాసీనత (నిర్లిప్తత) వల్లే ప్రేమ సాఫల్యం గురించి గాక, ప్రేమభావనలోని అగ్నినీ, మనిషిని వుదాత్తీకరించే దాని శక్తినీ తాత్వికంగా వర్ణిస్తాడు రహమతుల్లా ప్యార్ మీర్జా మహేశ్వరీకా కథలో.

వొక ముస్లిం యువకుడు మహేశ్వరి అనే అమ్మాయిని ప్రేమించాడు. అతని ప్రేమ విఫలమైంది. యెందుకు విఫలమైంది అనేదానికన్న వైఫల్యంలోని వేదననీ దాని నుంచి విముక్తి కోసం ప్రయత్నాన్నీ వర్ణించడమే యీ కథ వుద్దేశ్యం.

యిస్లాం ధర్మంలో మసీదులో శాంతి దొరుకుతుందని వెళ్లాడా భగ్న ప్రేమికుడు. అక్కడ మతపెద్దలు కొన్ని బోధలు చేస్తారు. ప్రకృతి, స్త్రీ, యితర సంస్కృతులూ- యీ మూడిటి విషయంలో జాగరూకతతో దూరంగా వుండాలని హెచ్చరిస్తారు మతపెద్దలు. సరిగ్గా యివే అతనిని ఆకర్షిస్తాయి వెంటాడ్తాయి.

ప్రకృతీ- భగవంతుడూ వేరు వేరని యిస్లాం ధర్మం చెప్తుంది. కాని యీ రెండూ వొకటేననే అద్వైత తత్వంలో యిస్లాం ధర్మం పరిణమించింది(పర్యవసించింది) అదే సూఫీ వేదాంతం. యీ వేదాంత సారాన్నే చేరుకున్నాడా యువకుడు.

చివరికి వేదన నుంచి బయట పడడం కాక, బాధని జీర్ణించుకొనే శక్తిని పొందుతాడు, గరళకంఠుడౌతాడు.

చాలా నరకంగానూ చాలా ఆనందంగానూ వుండడమే జీవశక్తికి దాఖలా అని తెలుసుకొంటాడు. ప్రేమ సాఫల్యతను మించిన శాపం లేదని గుర్తిస్తాడు.

విజయం కోసం వెంపర్లాట, పోటీ స్త్రీ పురుష సంబంధాల్ని కూడా దుర్భరం చేసి వేస్తున్నాయి. విజయానికి చేర్చే మెట్లని పడదోసి, వైఫల్యాన్ని నిబ్బరంగా ఆస్వాదించగల శక్తి కావాలి.

"బాధలో మునిగిపోవడంకంటె, మనిషి చేసే ఘనకార్యం మరొకటి లేదు. అగ్నిని వరంగా పొందిన మనిషి ధన్యుడు" యిటువంటి వాక్యాలు సుఖలాలసపై చెంపపెట్టులాంటివి. మనిషి మౌలిక వేదనలోంచి ఆధ్యాత్మికతలోకి అడుగు పెట్టవలసిన అవసరాన్ని రహమతుల్లా గుర్తు చేస్తాడు.

భగవద్గీతలో వ్యక్తిత్వ వికాసాల్ని మేనేజ్‌మెంట్ చిట్కాల్నీ వెతికే భ్రష్టులు నిజమైన వేదాంతాన్ని యీ ముస్లిం రచయిత నుంచి నేర్చుకోవాలి.

విజయాలు కాదు పరుగులు కాదు గీతలో చెప్పినట్లు తాబేలు వలె తనలోకి తాను ముడుచుకొని, యింద్రియాల్ని వుపసంహరించుకొని అంతరంగంలోని దివాళాకోరుతనం నుంచి బయట పడాలి.

వైఫల్యాల నుంచి దుఃఖం నుంచీ సుఖంలోకి పలాయనం కాదు. పరిగెత్తి పాలు తాగడం కాదు. ఉన్నచోటనే పోగొట్టుకొన్న చోటనే వెతుక్కోవాలి.

వెతకవలసింది మరేమీకాదు తనని తానే.

తనలోనే విశ్వమంతా యిమిడి వుందని బోధించిన భారతదేశంలో సకల పరిష్కారాల్నీ వెతకవలసింది తనలోనే.

**- రాణి శివశంకరశర్మ**


*రహమతుల్లాది దేశీ పద్ధతి. అందువల్లనే యితని శైలి సుసంస్కృతంగా పరిపక్వంగా కనబడదు. తాను యెక్కువగా పుస్తకాలు చదవలేదని రహమతుల్లా చెప్తుంటాడు. అదీ వొకందుకు మంచిదైందనిపిస్తుంది. యెవరివో చమత్కారాల్నో కథన శైలుల్నో అనుకరించే అరువు తెచ్చుకొనే ప్రమాదం తప్పింది.*

ఆరోగ్యం

# డయాస్కోరియా

కొన్ని రకాల నొప్పులకు, బాధలకు, శూలపోటుకు బాగా పనిచేసే హోమియోపతి మందు డయాస్కోరియా. మలవిసర్జనకు సంబంధించి అనేకరకాల బాధలు పడేవారికి ఈ మందు గొప్ప ఉపశమనాన్ని ఇస్తుంది. ముఖ్యంగా పైల్స్ వ్యాధితో బాధపడేవారు వైద్యుల్ని సంప్రదించి ఈ మందును వాడటం ఉపయుక్తం. అనేకరకాల కారణాల వల్ల కొందరికి విరేచనం సరిగా అవదు. కొన్నాళ్ళకు అది మలబద్ధకంగా తయారవుతుంది. ప్రతి ఉదయం అది ఒక సమస్యగా పరిణమిస్తుంది. ఈ కారణంగా ఇలాంటివారు ఏ పనీ చేయలేరు. విరేచనం కాకపోవడం వల్ల వచ్చే చిరాకు ఒక వైపున, పొత్తికడుపులో నొప్పిగా ఉండటం మరోవైపున బాధలకు లోను చేస్తాయి. పొత్తికడుపులో, పేగులలో బాధవుంటుంది. ఆపానవాయువు బయటకు వెడుతున్నట్టుగా ఉంటుంది. కానీ సమయానికి సరిగా విరేచనం కాదు. ఈ అసంతృప్తి వారి రోజువారి జీవనక్రమానికి పెద్ద అడ్డంకిగా తయారవుతుంది. అన్నకోశంలోని సమస్య కూడా దీనికి కారణం. ఆహారపుటలవాట్లలో క్రమశిక్షణ కొరవడటం మలబద్ధకానికి, కడుపునొప్పికి, పేగుల్లో సమస్యలకు, బాధలకు కారణం. ఇవ్వన్నీ కలిసి తలనొప్పికి కూడా దారితీస్తాయి. మనసంతా గందరగోళంగా తయారవుతుంది. శరీరం మీద శ్రద్ధ లోపించడం వల్ల చెవుల్లో గులిమి అలాగే ఉండిపోతుంది. ముక్కురంధ్రాలకి, కళ్ళకి కూడా ఇబ్బందిగా ఉంటుంది. అందుకని ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు హోమియో వైద్యుల్ని సంప్రదించి అవసరమయిన డోసుల్లో డయోస్కోరియా మందును వాడటం ఉపయుక్తం. మల విసర్జనకు సంబంధించిన సమస్యల్ని నివారిస్తుంది. వాటినుంచి ఉపశమనం లభించడానికి సరిగ్గా పనిచేస్తుంది. మెడ, నడుము, కాళ్ళు, చేతులు నొప్పిగా ఉన్నప్పుడు, రాత్రిళ్ళు వుద్రేకంతో ఆయాసపడుతున్న సందర్భాల్లోనూ ఈ మందు బాగా పని చేస్తుంది. డయాస్కోరియాతో పాటు కాంబినేషన్స్ ఉంటాయి. వాటిని వైద్యుల సలహా మేరకు తీసుకోవాలి. ఆయా వ్యక్తుల శారీరక, మానసిక స్థితిగతుల్ని అనుసరించి ఏ డోసుల్లో వాడాలో చెబుతారు. అందుకని దీర్ఘకాలంగా బాధపడేవారు హోమియో వైద్యవిధానాన్ని అనుసరించి ఈ రకమైన మందులు వాడితే త్వరగా ఉపశమనం పొంది, ఆరోగ్యకరమైన జీవనాన్ని అలవరుచుకుంటారు. ఇందుకు ఉపయుక్తమైన ఔషధాల్లో డయాస్కోరియా ఒకటి.

– డా॥ దండెపు బస్వానందం



# చాకలిపద్దు

(18వ పేజీ తరువాయి)

రెండు నిముషాల్లో ప్రపంచాన్ని మర్చిపోయి, పన్లో పడిపోయాడు. కప్పల బెకబెకలూ కీచురాళ్ళ అరుపుల మధ్య కాలభైరవుడిలా పని చేసుకుంటూ పోతున్నాడు. దాదాపు గంటన్నర కష్టపడ్డాడు.

సూర్యోదయానికి ముందే, సూర్యుడు బూరయ్య కళ్ళల్లో వెలిగాడు. విజయానికి గుర్తుగా, వాడి చెక్కిలి మీద కన్నీటి చార నిలిచింది!

***

చంకలో ఇస్త్రీ చేసిన శాలువా! దాంట్లో మడతపెట్టిన ఉల్లిపొర కాగితం కరకరలాడుతోంది.

సన్నగా చినుకులు పడుతున్నా లెఖ్ఖ చేయకుండా, చాన్నాళ్ళ తరువాత బూరయ్య గర్వంగా నాయుడుగారి దివాణం వైపు వెళ్ళాడు. ఇన్నాళ్ళూ తను నక్కి నక్కి నించున్న చింతచెట్టు వైపు నిర్లక్ష్యంగా చూస్తూ ఓ చిరునవ్వు పడేశాడు. చింతచెట్టు గాలికి అటూ ఇటూ ఊగుతూ, తనూ నవ్వుతోంది! ఠీవిగా చేతులూపుకుంటూ దివాణంలో అడుగు పెట్టాడు...

లోపలంతా ఒకటే జనం, గుమిగూడున్నారు!

అంతమంది ఉన్నా, వాతావరణం మాత్రం నిశ్శబ్దంగా బరువుగా ఉంది! జనాల్ని తోసుకుంటూ బూరయ్య ముందుకెళ్ళాడు. అక్కడి దృశ్యాన్ని చూసి నిర్ఘాంతపోయాడు...

నెత్తిన పిడుగు పడ్డట్టయ్యింది. ఓ బలమైన కెరటమొచ్చి విసురుగా మొహాన్ని తాకినట్టయ్యింది.

దూరంగా అరుగు మీద శవం... నాయుడుగారి శవం...

ఏళ్ళ తరబడి ఆశ్రితులకి నీడనిచ్చి, ఓ రాత్రి తుఫానులో కూలిపోయిన మర్రిచెట్టులా ఉంది!

తల దగ్గర దీపం మిణుకు మిణుకుమంటోంది!

నమ్మలేని నిజం... చూస్తున్నది నిజం కాకూడదనే ఆశ...

కళ్ళు నులుముకుని మళ్ళీ చూశాడు...

"మన నాయుడుగారేరా! రాత్రి గుండెపోటొచ్చి..." పక్కన నించున్నాయన అన్నారు.

బూరయ్య కాళ్ళక్రింద భూమి రెండుగా చీలిపోతున్నట్టనిపించింది. దాదాపు పిచ్చివాడైపోయాడు.

ఓ వైపు నిస్సహాయతా... మరోవైపు ఉక్రోషమూ...

గిలగిల్లాడిపోయాడు. కన్నీళ్ళైపోయాడు. గుండెలు పిండేసే బాధ...

మోకాళ్లమీద కూర్చుని వెక్కివెక్కి ఏడ్చాడు. వాడు బట్టలుతికే చాకిరేవు, పల్లవీధి వదిలి అక్కడికొచ్చేసిందా అనిపించేలా ఉందా ఏడుపు.

"జరగాల్సింది చూడండ్రా... మళ్ళీ ఎండెక్కితే శవాన్ని కదల్చడానికి వీల్లేదు" అరుగుమీంచి పూజారిగారన్నారు. జనాల్లో కదలిక మొదలయ్యింది. ఒక్కొక్కళ్ళూ ముందుకెళ్ళి నాయుడిగారి శరీరాన్ని చూసొస్తున్నారు. దండలేస్తున్నారు. బూరయ్య అందరి మొహాల్లోకి వెర్రిగా చూస్తున్నాడు. స్తంభం పక్కనే చతికిలపడి తల బాదుకుంటున్నాడు.

"హరహర మహాదేవ... నారాయణ, నారాయణా..."

నాయుడుగారి కొడుకులు, శవాన్ని భుజాలకెత్తుకున్నారు. డప్పులు పెటీల్ పెటీల్మని మ్రోగాయి. శంఖాలూ బాకాలూ హోరందుకున్నాయి. గులాబీ రేకులూ, చిల్లర కాసులూ ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి.

సరిగ్గా నాయుడుగార్ని అరుగుమీంచి క్రిందకి తీసుకురాగానే, ప్రకృతి కూడా అల్లాడిపోతోందా అన్నట్టుగా, ఎక్కణ్ణించోగానీ పిచ్చిగాలి! నాయుడుగారి శరీరం మీద కప్పిన జరీ బట్టలు ఎగిరిపోయాయి.

శవాన్ని క్రిందకి దింపారు. ఎవరో చప్పున ఎగిరిపోయిన బట్టలు తీసి కప్పబోతుంటే, "క్రింద పడ్డవి కప్పకండర్రా..." అంటూ పూజారిగారు కేక పెట్టారు.

బూరయ్య గబుక్కున పైకి లేచి, చేతిలో ఉన్న శాలువా అందించాడు. మరుక్షణం అది నాయుడుగారి మీద కప్పబడింది.

మళ్ళీ శవాన్ని ఎత్తుకున్నారు... గుంపు కదిలింది...

"ఈసారి పద్దులెక్క సరిపోయిందయ్యా... కానీ అసలు లెక్కే తేడా వచ్చేసినాది..." అనుకుంటూ బూరయ్య భోరుమన్నాడు...